# మళ్ళీ వస్తున్నాడు


మళయాళమూలం: సి.జె. థామస్
తెనిగింపు: గోవిందరాజు రామకృష్ణారావు

## ఒకటవ అంకం

### ఒకటవ దృశ్యం

[చిన్నగది. వెనుకవైపు ఒక ద్వారం. కుడివైపు మరొక ద్వారం. గది ఎడమ భాగంలో ఒక మంచం. దాని క్రింద తమ్మపడిగ [అంటే ఉమ్మి వేసుకునే పాత్ర]. మంచం వెనుక కొన్ని పాత్రలు. అక్కడే ఒక బుట్ట. ఒక కొయ్యపెట్టె. దానిమీద లాంతరు. గది కుడిభాగంలో ఒక మూల పాత కుర్చీ. స్టూలు. వెనుక గోడమీద ఏసుక్రీస్తు చిత్రపటం. సైనిక దుస్తుల్లో ఒక యువకుడి ఫొటో. యుద్ధపురోజులనే సూచించే ఏదైనా పోస్టరు.

సమయం : ఉదయం 9 గంటలు. సుమారు యాభై ఏళ్ళ స్త్రీ మరియ గది అంతా దేనికోసమో వెతుకుతూ వుంటుంది. ఆ వస్తువు కనుపించదు. నడుంమీద చేతులు ఆనించుకుని నిలబడుతుంది.]



మరియ : మాటలు తిన్నగా రావడంలేదు. ఈ కొంపలో ఏదీ పెట్టినచోట తగలడదు. (లోపలికి తొంగి చూస్తూ) సారా.... సారా! ఈవిడగారికి ఒక్క క్షణం కాలునిలవదు. తిరిగింది తిరిగినట్లే వుంటుంది. ఈ కాలం పిల్లలే అంత ? ఎందుకొచ్చింది! ఏం అనగలం! మాట్లాడకుండా నోరు మూసుకోవడం మంచిది. (మళ్ళీ వెదుకుతుంది. పెట్టె వెనుకనుంచి కత్తిపీట తీస్తుంది) ఇదీ వరస! ఇది పెట్టడానికి దొరికిన జాగా ఇక్కడ. (బుట్టలోంచి కొన్ని వంకాయలు తీస్తుంది. చతికిలబడి వాటిని తరగడం ప్రారంభిస్తుంది)

(తెరవెనుక దూరం నుండి)

బోధకునికంఠం : విశ్వాసులారా! వినండి. ఆయన మళ్ళీ వస్తున్నాడు.

మరియ : ఈ బోధకుడికిమరేం పనిలేనట్లుంది. విసుగు విరామం లేకుండా సందేశంవూరూవాడా వినిపిస్తుంటాడు. సారా!

(లోపలనుంచి సారా - "పిలిచారా అత్తయ్యా!")

మరియ : అత్తయ్యా చట్టుబండలా! ఇందాకణ్నుంచి అరుస్తున్నా. ఆ కాగులో నీళ్ళు నింపు (స్వరం తగ్గించి) తలంటుకోవాలని నాలుగురోజులనుంచి తన్నుకుంటున్నా. తీరుబాటు దొరికితేనా... పని వూపిరితీసుకోనీయదే.

(యాభై సంవత్సరాలపైబడి వయస్సున్న బోధకుడు పక్కనుంచి వస్తాడు)

బోధ : ఏసుప్రభువు మళ్ళీ వస్తున్నాడు. మీ యింటదీపాలు నూనెతో నింపండి ప్రభువు రాకకోసం నిరీక్షించండి. చెల్లమ్మా-మరియా! నీ ఒంట్లో బాగుంటోందా ?

మరి : (మర్యాదసూచకంగా లేచి) అదే బాగు.... ఏదో వెళ్ళమారిపోతోంది. ఈమధ్య మీరు ఇటువైపు రావటం లేదు [కుర్చీ ముందుకు లాగుతుంది] కూర్చోండి, ఊళ్ళో లేరా ?

బోధ : ఒకచోట ఎలా వుండగలను చెల్లెమ్మా! ఆ ప్రభువు సేవకుడను. అంతటా తిరిగి సందేశం వినిపించమని ఆజ్ఞ [కూర్చుంటాడు] పరిశుద్ధగ్రంథంలోని వాక్యాలు నిజం అయ్యే కాలం రాబోతున్నది. [లేచి నిల్చుంటాడు] త్వరలోనే ప్రపంచం అంతం కానున్నది. దేవుని కరుణచేత ఇంకా మిగిలి వుంది.

మరి : మీరింకా ఏమీ తీసుకోలేదేమో- సారా! (బోధకుని వైపు తిరిగి) వెళ్ళే ముందు కొంచెం కాఫీ-తీసుకోండి! సారా నిన్నే...ఓ సారా!

(లోపలనుంచి సారా: 'వస్తున్నా')

పిలిచినప్పుడు రాదు. ఇలారా. ఎక్కడ అతుక్కుపోయావ్. (బోధకునితో) ఇంతకూ ఈ యుద్ధం ఎప్పుడు ఆగిపోతుందంటారు ?

బోధ : జరుగవలసింది ఎలాగో జరుగక మానదు. భగవదేచ్ఛను మనం ప్రశ్నించకూడదు.

మరి : సారా! ఓ సారా! (పాతికేళ్ళయువతి సారా లోపలినుంచి వస్తుంది]

సారా : కాఫీ పెట్టానత్తయ్యా !

మరి : ఇంకా అడగడందేనికి. ఎదురుగుండా బోధకుడు కనుపించడంలా. వెళ్ళి త్వరగా తీసుకురా- కదలవే!

సారా : పంచదార అయిపోయింది.

బోధ : మరేం వర్వాలేదమ్మా. నాకంత పట్టింపులేదు.

మరి : బెల్లం వుందిగా (సారా అవునన్నట్లు తలవూపుతుంది) మరింకేం! వెళ్ళికాఫీ పట్టుకురా. [బోధకునితో] స్వామీ! ఈ యుద్ధంకాదు గానీండి. ఏ వస్తువు దొరికి చావడంలేదు. ఇంక ధరలసంగతి అడగకండి. తలుచుకుంటేనే గుండెలు గుబేలుమంటున్నాయి. గుడ్డిలో మెల్ల. కంట్రోళ్ళ పుణ్యమా అని ఏదో ఆ చిటికెడైనా దొరుకుతోంది.



బోధ : అదిఅంతే చెల్లమ్మా! ప్రభువాజ్ఞ. లూకా పదో అధ్యాయం, ఇరవై మూడు ఇరవై నాలుగు వాక్యాలు వినండి. 'మీరు చూస్తున్న వాటిని చూచేకళ్ళు ధన్యమైనవి. ఎందుచేతనంటే అనేకమంది ప్రవక్తలూ, రాజులూ చూడగోరి చూడలేకపోయారు. వినగోరి వినలేకపోయారు." అంతా దేవునిదయ.

మరి : ఏమిటో! ఒకవైపు దారిద్ర్యం. మరోవైపు నాబిడ్డ మాధ్యూ సంగతి తెలియకపోవడం (ఫోటోవైపు చూస్తుంది) ఎలా వున్నాడో? ఉన్నాడో లేడో- ఆ మాటే భరించలేను. ఘోర యుద్ధం. ఎప్పుడేం జరుగుతుందో ఎవరేం చెప్పగలరు? ప్రభూ! నా బిడ్డకు ఎటువంటి ఆపదా రాకుండా కాపాడే భారం నీదే. వాణ్ణి ఒకసారి కళ్ళారా చూస్తే నిశ్చింతగా నీ దగ్గరకు వచ్చేస్తాను.

బోధ : మరియ చెల్లమ్మా! బిడ్డ గురించి నీవేం బాధపడకు. ఈ లోకం శాశ్వతం కాదుగదా! (అటూ యిటూ నెమ్మదిగా తిరుగుతూ) అంతం దగ్గరపడింది. మానవుడు దేవునిపైన తిరుగుబాటు చేయడం ప్రారంభించాడు. ఇక సృష్టికర్త తాను సృష్టించిన జీవులనుంచి సమాధానం కోరబోతున్నాడు.

(సారా కాఫీ తెస్తుంది)

(బోధకుడు చేతులు పైకెత్తి పెద్ద స్వరంతో) తూర్పు దిక్కున వెండి మేఘాలపై అగ్నిరథం కనుపిస్తున్నది. జాగరూకులైన ఓ వధూమణులారా జ్యోతులు వెలిగించండి. ఆయన మళ్ళీ వస్తున్నాడు.

[సారా ముఖంలో కలవరం కనుపిస్తుంది. ఆమె చేతులు వణికి కప్పు క్రిందపడి పగిలిపోతుంది. మరియ, బోధకుడు ఆమెవంక చూస్తారు.)

మరి : సరిగా చూసినడవలేవూ? ఇంట్లో అడుగుపెట్టినప్పటినుంచి అన్నీ పగలగొట్టడమే ఈవిడపని. ఇక మిగిలినవేవీ లేవులే. ఒళ్ళు దగ్గర పెట్టుకుంటే కప్పు పగిలేది కాదుగా!

(సారా లోపలికి వెళ్తుంది)

నా మ్యాథూకు ఇలాంటి ఘటం దొరి కింది. అంతా నా కర్మ తప్ప మరేం కాదు. (సారా మరో కప్పుతో కాఫీ తెచ్చి బోధకునికిస్తుంది)

బోధ : (కాఫీ త్రాగుతూ) కొంచెం జాగ్రత్తగా వుండాలి తల్లీ! నీ తల్లి దండ్రుల మెప్పు పొందలేకపోతే నీ ఆయువు తగ్గుతుందని పరిశుద్ధ గ్రంథంచెబుతోంది (కప్పు అందిస్తూ దీవిస్తున్నట్లు) దేవుడు నీకు మేలు చేయుగాక.

మరి : ఆడవిగారి వాలకం చూడండి. ఈవిడ మొగుడేకాదు, చాలమంది యుద్ధంలోకి వెళ్ళారు. తనకే విచార మంతావున్నట్టు- చాల్లే! ఇలావచ్చి కొబ్బరికాయ పీచు తియ్యి.

(యాంత్రికంగా వెళ్ళి పీచుతీయడం ప్రారంభిస్తుంది. కుడి ద్వారం నుంచి వార్కే ప్రవేశం. అతని వయస్సు ముప్పయ్యేళ్ళు)

బోధ : మరియ చెల్లమ్మా! నే వెళ్ళొస్తా సారాపైన కోపగించుకోకు. ఓ నా ప్రజలారా! ఆలకించండి. ప్రభువు మళ్ళీ వస్తున్నాడు. పశ్చాత్తపులు కండి. ప్రభువు కనికరించిన కాలమిది (వెళ్ళిపోతాడు.)

(సారా అలాచూస్తూ వుండిపోతుంది)


మరి : నీకేమయింది ఇవాళ! అలా మిడి గుడ్లు వేసుకు చూస్తున్నావ్ ? కొబ్బరికాయ పీచుతియ్యి. తర్వాత నాలుగు మిరపకాయలు రోట్లో వేసి నూరు.- వార్కే కాసేపుండు. నేను స్నానం చేసి వస్తా. (ముందుకు నడిచి పగిలిన కాఫీ కప్పుముక్కల వైపు చూస్తుంది) చూడు ఈవిడతీరు. ఈ ముక్కలు ఇక్కడే తగలడ్డాయి. నేనే తియ్యాలి. తప్పుతుందా (ఏరు తుంది.

(సారా వచ్చి సాయం చేస్తుంది)

వార్కే : పిన్నీ! నీకు అంతా తొందరే- ఇప్పుడేం మునిగి పోయిందని. సారా తీస్తుందిగా.

మరి : (ఈసడింపుగా) ఏమీ లేదు.. ఎవరైనా చూడకుండా కాలు వేస్తే అప్పుడు తెలుస్తుంది.

వార్కే : అంటే ?




మరి : అంటేనా . ఈ పెంకులు నా కాల్లో గుచ్చుకుంటేఏమవుతుంది? ఇదేనా జాగ్రత్త అంటె ?

వార్కే : కప్పు సారా పగుల కొట్టిందా?

మరి : ఇందాకే చెప్పాగా.

వార్కే : కప్పేగా ! పోతే పోనీ. చేయి జారి వుంటుంది. ఎవరికైనా అంతేగా !

మరి : నాకు తెలుసు. సర్ది చెప్పడంలోనీ అంత ఘనుడు మరొకడు లేడు.

వార్కే : ఇదేమంత ఖరీదైన వస్తువు కాదు గదా పిన్నీ.

మరి : డబ్బు సంగతి కాదు చూడవల సింది. వస్తువు పగలడం అశుభం అవునా కాదా ?

వార్కే : కాదు శుభమే ! మంచి రోజులే వస్తున్నాయి. ఇదేమిటో చూడు. (చేతిలో వున్న కాగితంఅందిస్తాడు)

మరి : ఎక్కడ్నుంచి వచ్చింది. ఏమి టిది ? చదువు (తిరిగిఇస్తుంది.)

వార్కే : ఇది టెలిగ్రాం. మన మాథ్యూ వస్తున్నాడు- ఇవ్వాళే వస్తున్నాడు.

మరి : ఆఁ నిజమే! (సంతోషంతో) మళ్ళీ చదువు. సరిగ్గాచదువు, ఈ వేళే వస్తున్నాడా నా బాబు.

వార్కే : అవును పిన్నీ ! ఎనిమిది గంటల రైలుకు వస్తున్నాడు.

(సారా వచ్చి టెలిగ్రాం పరిశీ లిస్తుంది. ఆమె ముఖంలో సంతోషం వుండదు.పైగాభయం ఆందోళన కను పిస్తాయి.)

మరి : ప్రభువు నా మొర ఆలకించాడు. ఈ జన్మలో నా బిడ్డను తిరిగి చూడ లేనేమో అనుకున్నాను. మా వాడు బాగా అలసిపోయి వస్తాడు. (సారా నీరసంతో నిలబడలేక మరియ భుజంపైన ఆనుకుంటుంది) సారా! నువ్వు చాలా అదృష్టవంతురాలివి. ఏం మాట్లాడవు ? నీకేమయిందే ! అలా అయిపోతున్నావే (పట్టుకుని ప్రక్కనున్న కుర్చీలో కూర్చోపెడు తుంది.) వార్కే ! కొంచెం మంచి నీళ్ళు తెచ్చివ్వు. (వార్కే మంచి నీళ్ళు పట్టు కొస్తాడు. కొంచెం నీళ్ళు సారా ముఖం మీద చిలకరిస్తాడు.)

సారా : (కళ్ళు నెమ్మదిగా తెరిచి మూలు గుతున్నట్లు) ఆఁ .. ఆఁ ....ఆఁ....

మరి : సారా! ఉన్నట్టుండి అలా అయి పోయావేమిటే?

సారా : (మాట పెగుల్చుకుని) ఏమీ లేదు.... ఏమీ లేదు. (లేవడానికి ప్రయ త్నిస్తుంది.)

మరి : లేవకు....లోపలికితీసుకెళ్ళి పడుకో పెడితే నయం, కళ్ళు తిరుగుతున్నట్లు న్నాయి (సారాను నెమ్మదిగా లేవదీసి పట్టుకుని లోపలికి తీసుకెళ్తుంది) నెమ్మదిగానడు. (వార్కే చేతిలో టెలి గ్రాం పట్టుకుని ఆకాశం వైపు చూస్తాడు.)

(తెర)

## రెండవ దృశ్యం

[రంగస్థలం ఒకటవ దృశ్యం మాదిరే వుంటుంది. బుట్టనిండా కూరగాయలు

టాయి. మంచం ప్రక్కన స్టూలు మీద సారా తలవాల్చుకుని వుంటుంది వార్కే ఆలోచనల్లో మునిగి అటూ ఇటూ తిరుగుతుంటాడు. హఠాత్తుగా నిలబడి పోతాడు సమయం : సాయంసంధ్య.]

వార్కే : సారా!

సారా : [తల పైకెత్తకుండానే] ఊ!

వార్కే : ఇటు చూడు [దగ్గరకు వెళ్ళి నెమ్మదిగా కదిపి] ఇప్పుడు మందులు వాడితే ప్రయోజనం వుండదంటావా? నెలలు ముదిరాయా?

సారా : [తలపైకెత్తి కోపంగా చూస్తూ] అయితే ఏం?

వార్కే: పోనీ ఎన్నో నెలోచెప్పకూడదా?

సారా : [ప్రక్కకుచూస్తూ] నాలుగు.

వార్కే : ముందుగా ఈ సంగతి నాకెందుకు చెప్పలేదు .... ఇంత వరకు ఎందుకు రానిచ్చావు?

సారా : కారణం చెప్పమని అడుగుతున్నావా?

వార్కే : సారా! అలా కోపగించుకోవద్దు. కోపంవల్ల కలిగే లాభం ఏముంది? నేనూ నీలాగే ఎంతో బాధ పడుతున్నా .... కానీ ....

సారా : తప్పంతా నాదేనంటావ్, అంతేనా?

వార్కే: కాదు నాదీ.అలా చికాకుపడవద్దు. నన్నేంచేయమంటావో చెప్పు? [సారా తలవంచుకుని ఏడుస్తుంది] ఈ చిక్కుల్లోనుంచి బయటపడే మార్గం ఆలోచిద్దాం, ఒకళ్ళనొకరం నిందించుకుని ప్రయోజనం లేదు. నువ్వేమో తప్పులెంచడం మొదలు పెట్టావు. నాకు బుర్ర పనిచేయడం లేదు.

సారా : నా ప్రాణాలు పోయినా బావుండును [ఉలిక్కిపడినట్లయి]. వీల్లేదు. ఆ మాట తలుచుకుంటేనే భయం ముంచుకొస్తుంది.నాకు చావాలని లేదు.

వార్కే : అసలు ఈ మాట ఎత్తింది ఎవరు? అన్నీ నువ్వే అనుకుంటున్నావు.

సారా : [కొంచెం బిగ్గరగా] కాసేపు మాట్లాడకుండా కూర్చోలేవూ?

వార్కే : గట్టిగా అరుస్తావెందుకు? .... పిన్ని వస్తే!

సారా : [కంఠం తగ్గించకుండా] వస్తే మటుకు ఏమవుతుంది?

వార్కే : అయిందేదో అయింది. ఇప్పుడు కోపంతో అరిస్తే ఒరిగేదేముంది?

సారా : నేను అరుస్తాను—ఏమవుతుంది?

వార్కే : సారా అలా అరవద్దు. పిన్ని ఏ క్షణంలోనైనా రావచ్చు.

సారా : రానీ .... వస్తేరానీ [ఏదో గుర్తుకొచ్చి భోరున ఏడుస్తుంది] ముందు ఇక్కణ్నుంచి వెళ్ళిపో - నన్ను విసిగించకు.

వార్కే : సారా! సారా!

సారా : నేను సర్వనాశనమైపోయాను. నేనిక బ్రతకను.

వార్కే : మరీ అంత బెంబేలు పడకు. చచ్చిపోతే ఏముంది?

సారా : నువ్వెక్కువ మాట్లాడకు. నీకేం తెలుస్తుంది! ఆయన కొండంతఆశతో వస్తున్నారు .... ఇక్కడ చూడబోతే ఇదీ పరిస్థితి. ఇందుకోసమేనా ఆయన డబ్బు పంపింది! నాలుగేళ్ళు నన్ను పోషించారు. నాకు చావే నయం.

వార్కే : సారా! బిగ్గరగా మాట్లాడకు. పిన్ని వింటుంది. జుట్టు ముడివేసుకో. కళ్ళు తుడుచుకో. లేకపోతే పిన్ని అనుమానపడుతుంది.

సారా : [గభాలునలేచి వార్కే ముఖంలోకి తీవ్రంగా చూస్తూ] ఏమని అనుమానపడుతుంది! ఆవిడ యిష్టంవచ్చినట్లు అనుమానపడనీ! నాలుగు సంవత్సరాలు కన్నెత్తి చూసినవాళ్ళు లేరు. అభిమానించేవాళ్ళు లేరు. గొడ్డులా ఇంటిచాకిరీచేస్తూ గడిపాను. ఆయన పెళ్ళయి ఒక్కరాత్రికూడా వుండకుండానే డబ్బు సంపాదనకోసం వెళ్ళిపోయారు.

వార్కే : అదంతా ఎందుకిప్పుడు? మనం తప్పచేశాం దానిని సమర్ధించుకోవడం కూడానా! డబ్బుమీద ఆశతో కాదు మాధ్యూ వెళ్ళింది. ఇక్కడతనికి వుద్యోగం ఏదీ దొరకలేదు. అందుకని వెళ్ళాడు.

సారా : [కళ్ళు మూసుకుని] ఈ బోధ నాకవసరంలేదు.

వార్కే : పోనీ నన్నేం చేయమంటావో చెప్పు.

సారా : నన్నెక్కడికైనా తీసుకెళ్ళు.


వార్కే : ఎక్కడికి?

సారా : ఎక్కడికైనా సరే.ముందు ఇక్కణ్నుంచి వెళ్ళిపోవాలి.

వార్కే : అది అసాధ్యం.

సారా : (కసితో) అసాధ్యం- అసాధ్యం. ఇలా అనడానికి నీకు సిగ్గులేదూ!పాపం అంతా నేనే భరించాలన్నమాట. ఒఠి పిరికిపంద.

వార్కే : ఎందుకలా ఆవేశపడతావు? ఆవేశంవల్ల లాభంలేదు నెమ్మదిగా ఆలోచించు. ఇక్కణ్నుంచి వెళ్ళిపోవాలంటున్నావు. అదెలా సాధ్యం? నా దగ్గర డబ్బు లేదుగదా! ఎక్కడికైనా వెళ్ళిపోతే అక్కడ చేతిలో డబ్బు లేకుండా బ్రతకడం ఎలా! నాలుగు రోజులు పోయాక నేనంటే నీకు ఆస



హ్యం కలుగుతుంది. నిన్ను పోషించలేక చివరకు నిన్ను వదిలిపెట్టి, నా దారిన నేను పోవలసి వస్తుంది. ఇక అక్కడ నువ్వు బ్రతకాలంటే నిజం చెబుతున్నా విను- నువ్వు అమ్ముడు పోకతప్పదు. అందుకు సిద్ధంగా వున్నావా?

సారా : నువ్వు పారిపోవడ మెందుకు? ఇద్దరం కాయ కష్టమైనా చేసుకుని బ్రతలేమా?

వార్కే : సాధ్యంకాదు సారా! మనం భార్యా భర్తలమైతే ఎలాగో బ్రతకవచ్చు. లేచిపోయిన వాళ్ళం మనం. లోకం వూరుకోదు. పైగా నీలాంటి అందమైన అమ్మాయిలు కాయ కష్టంతో ఈ రోజుల్లో బ్రతకలేరు.

సారా : (నిస్పృహతో) అయితే మనం ఎక్కడికి వెళ్ళేందుకువీలులేదంటావు?

వార్కే : ఇంకో సంగతి. మనం లేచి పోతే పిన్నికి. మాధ్యూకు ఎంత సిగ్గు చేటో వూహించు. అందులో నూ మాధ్యూ వచ్చేరోజున.

సారా : [తలవంచుకుని వెక్కి వెక్కి ఏడుస్తుంది] అయ్యో!.భగవంతుడా!

వార్కే : [దగ్గరకువెళ్ళి] ఏడవకు సారా!

సారా : ఇంక మిగిలింది ఏడుపేగా. నేను లేచిపోలేను. ఎక్కడికి పోతాను? ఎవరితో పోతాను? ఇక్కడే కుమిలి కుమిలి చస్తాను.ఆయన ఇవ్వాళే వస్తున్నాడు.నాముఖం ఎలా చూపను....నా

వార్కే : ఊరుకో ఊరుకో.పిన్నివస్తోంది. ఏదో పని చేస్తుచేన్నట్లుండు. త్వరగా.

సారా : [కింద కూర్చుని కొబ్బరి కాయ పీచుతీయడం మొదలు పెడుతుంది. మరియ కుడిద్వారం గుండా వస్తుంది. ఆమె చేతిలో కోడి వుంటుంది.]

మరి : వార్కే!-- ఈ యుద్ధం కాదుగానీ. జనంలో దుర్మార్గం పెరిగిపోయింది. [కోడిని పైకెత్తి పట్టుకుని] ఇది ఎంతుందంటావు?

వార్కే : చెప్పలేను.

మరి : పోనీ, ఎంతివ్వాచ్చో చెప్పు.

వార్కే : ఒక రూపాయి.

మరి : [గర్వంగా] మూడు రూపాయలిచ్చాన్రా. పోతే పోయింది. ఇదంతా మావాడు పంపిన డబ్బేగా. వాడికోసం

## కవితా దీపము

తెలుగు ద్వారాలు, దేవళములు వెలుంగ
జిలుగు వస్త్రాలు,ముత్తైదువులు ధరింప
అత్తవారింటి చాయల కొత్త యల్లు
డరిగి మరియాద లందగ తరుణ మిద్ది!

కలుష మాయన తిమిరము క్రమమైన
దీపికాతతి తేజాన బాపికొనగ
నరక దుఃఖము విడివడ పరమ తేజ
మతడె యదువంశ తిలకము మదినినిలచె!

సత్యభామామణులు నేడు సరిగ తాము
చెలగు నంతఃపురాలను తొలగి వచ్చి
పురుష సంఘము తోడుగ జరుపు పనుల
వ్యావహారిక రీతిలో చేవ మీరు!

లక్ష్మియంశము నన్బుట్టె లలన రుక్మి
ణీయ వతరణ ఘనముగ, నిగమ కీర్తి
గలుగుశ్యామసుందరుని దౌ కరుణసుధగ
తెలుగు వారిపై బరగుత ఫలదమగుచు!

తెలుగు భువియు విష్టములవి తిరిగిరాక
పంటపైరుల జెలగుచు నుండుగాక
వెనుక నా కుచేలుని లేమి విడినరీతి
మఱల దేశాన శుభములు వరలుగాత!

—దేశపతి గోపాలకృష్ణ

కాకపోతే మరెవరికోసం ఖర్చు పెట్టాలి.[కోడిని క్రింద వుంచుతుంది] చూడమ్మాయ్.కమ్మగా కూరొండు-- ఏమయిందే. అలా దయ్యం పట్టిన దానిలా వున్నావు.

వార్కే : పనిచేసి అలసిపోయి వుంటుంది. మాధ్యూని చూడగానే అలసటా గిలసటా మాయమైపోతుందిలే. ఇంతకూ ఎక్కడ కొన్నావీకోడిని?

మరి : అదిసర్లే- చూడు ఈవిడగారి మొహం. ఏమిటా వెర్రిచూపులు, ఒక ప్రక్కన మొగుడొచ్చేస్తుంటే. పైగా నాలుగేళ్ళ తర్వాత వస్తున్నాడాయె [వార్కేవైపు తిరిగి] ఏమన్నావ్.కోడి ఎక్కడ తెచ్చానంటావా? ముందు దీని పనిచూడు.[సారాతో] అన్నం వుడికిందేమో చూడు పోయి. [సారా యాంత్రికంగాలేచి లోపలికి వెళ్తుంది]

వార్కే! ఏమయింది సారా అలావుంది?

వార్కే : నాకేం తెలుస్తుంది?

మరి : ఇందాకట్నుంచి ఇక్కడే వున్నావుగా, అడగలేదా?

వార్కే : అడగలేదు. ఇంకేమైనా కొనుక్కురావాలా?

మరి : అక్కర్లేదు- అన్నీతెచ్చాను.చేపలు మాత్రం తేలేదు. మంచి అరటిపళ్ళు తెచ్చానే. అయితే వార్కే! సారా ఇలా దిగులు పడివుంటేవాడునన్నేం అంటాడో తెలుసా! అత్తనుకదా. నానాయాతనా పెట్టాననుకుంటాడు.... సారా!

సారా : [లోపలనుంచి] వస్తున్నా [వస్తుంది]

మరి : కొంచెం ఈ ఆవాలు బాగుచేయి [సారా చాట తీసుకుంటుంది] వెళ్ళి తొట్టిలో నీళ్ళున్నాయేమోచూడు- లేకపోతే తెచ్చిపొయ్యి (సారా లోపలికి వెళ్తుంది] రైలువచ్చే వేళకు నువ్వు స్టేషనుకు వెళ్ళకూడదూ!

వార్కే : వెళ్ళమంటే వెళ్తా. నేనువెళ్తేనే బావుంటుంది.

మరి : పోనీ వద్దులే.... వాడివూరు దారి తెలియదురా?

సారా : [వచ్చి] నీళ్ళున్నాయ్.

మరి : ఏమిటావాలకం.కొంచెం నవ్వుతూ సంతోషంగా వుండలేవూ! ఆ ఆవాలు విసురుపోనీ ఆ పని నేచేస్తాలే. నువ్వు మజ్జిగ గిలక్కొట్టు [ఆవాలున్నచాట తీసుకుని లోపలికి వెళ్తుంది. సారా కూర్చుని కవ్వంతో మజ్జిగ త్రిప్పుతుంది. కాసేపుఎవ్వరూ మాట్లాడరు]

సారా : ఇప్పుడేం చేయాలి?

వార్కే : ఊఁ


మరి : [లోపలనుంచి] రెండుపచ్చిమిరపకాయలు చిదిపి మజ్జిగలో వెయ్. విన్నావా?

సారా : టైమెంతయింది?

వార్కే : ఎనిమిది కావస్తోంది.

సారా : రైలు వచ్చే వేళయిందన్నమాట!

వార్కే : అవును.




(దూరం నుంచి రైలు కూత వినవడుతుంది. భయంతో కంపించి సారా లేచి నిలబడుతుంది.)

బోధకుని కంఠం : (దూరం నుంచి) ప్రభువు మళ్ళీ వస్తున్నాడు.

వార్కే : అరిచేది.... ఆ బోధకుడే!

సారా : రైలు వచ్చేస్తోంది.

వార్కే : ఆయనదో వెర్రి.

సారా : ఈపాటికి స్టేషనుకు వచ్చేసి వుంటుంది.

వార్కే : అవును.

సారా : అవును!

(తెర)

## మూడవ దృశ్యం

[రంగం మొదటి దృశ్యం మాదిరే వుంటుంది. కూరగాయలు, కోడి మాత్రం అక్కడుండవు. స్టూలు మీద లాంతరు వెలిగించి వుంటుంది. సారా ఆలోచనలో మునిగి కవ్వంతో మజ్జిగ త్రిప్పుతూ వుంటుంది. మరియ వస్తుంది- చేతిలో చీపురు వుంటుంది.]

మరి : ఇప్పుడొచ్చే ఆవాలు నాసిరకం. పాడు యుద్ధం. లోకమంతా తల్లక్రిందులై పోయింది. అంతా మారి పోయింది. అవునూ, రైలు వచ్చి చాలాసేపయినట్లుంది. మా వాడింకా రాలేదే! వార్కే కూడా రాలేదు. మధ్యలో ఎక్కడైనా ఆగి ఎవరితోనైనా మాట్లాడుతుండొచ్చు.

సారా : (సందేహంతో) ఆయనసలు రాలేదేమో!

మరి : తప్పకుండా వస్తాడు. ముందు తల దువ్వుకో, మంచి చీర కట్టుకో. వచ్చేటప్పటికి వాడికి నువ్వు చక్కగా నవ్వుతూ కనుపించాలి.

(మళ్ళా రైలు కూత కొంత దగ్గర నుంచి. సారా ఉలిక్కి పడుతుంది.)

మరి : అంత భయమేమిటీ. అది రైలు కూతేగా ఇక మాథ్యూ వచ్చేస్తాడు.

(దూరంనుంచి బోధకుని కంఠం : ప్రభువు మళ్ళీ వస్తున్నాడు)

సారా : (అచేతనంగా కూర్చుండి పోయి) భగవంతుడా, నేనీ వేదన భరించలేను (లేచి అటూ యిటూ తిరుగుతుంది. మజ్జిగ గిన్నె కాలుకు తగులుతుంది. సారా క్రిందపడుతుంది. రైలు వెళ్ళిపోతున్న చప్పుడు. మరియ వచ్చి సారాను పట్టుకుంటుంది.)

మరి : ఓరి భగవంతుడా! ఈ సారాకేమయింది. సారా! కళ్ళు తెరు. (సారాను మంచం మీద పడుకోబెడుతుంది. సారా కదలదు. మరియ ఆమె ముఖంమీద నీళ్ళు చిలకరిస్తుంది ఆమె రవిక వదులుచేస్తుంది. లాంతరు తెచ్చి ఆపాదమస్తకం పరిశీలనగాచూస్తుంది. ఏదో అనుమానం వస్తుంది. మళ్ళా చూస్తుంది. మనోవేదన భరించలేక గుండె బాదుకుంటుంది.) దేవుడో! ఎంత మోసం జరిగిందిరో!! నా వంశ మర్యాద మట్టిలో కలిసిపోయింది. ఈ పాపం చూసేందుకే బ్రతికి వున్నాను కాబోలు దేవుడా!! నా బిడ్డకు నేనేం చెప్పేదిరా (క్రింద కూర్చుని నుదుటి మీద చేతులు పెట్టుకుంటుంది.)

(అంతకు కొంచెం ముందు మాథ్యూ వస్తాడు. వయస్సు ముప్పయియేళ్ళు. కళ్ళకు నల్లద్దాలుంటాయి. ఒక చేయి వార్కే భుజం మీద వేసి వుంటుంది. కుడి ద్వారం దగ్గర నిలబడి తల్లి మాటలు వింటాడు. సంగతి అర్థమవుతుంది. కోపంతో వూగిపోతాడు. పిడికిలి బిగిస్తాడు. వార్కే ముఖంలో తీవ్రమైన కలవరం కనుపిస్తుంది. మాథ్యూ వైపు భయంతో చూస్తాడు. అతనికి దూరంగావెళ్ళాలనుకుంటాడు కాని మరో మనిషి సహాయం లేనిదే మాథ్యూ అడుగు ముందుకు వేయలేడని గ్రహించి అక్కడే వుంటాడు)

మాథ్యూ : (గంభీరంగా) సారా!

(మరియ త్రుళ్ళి పడుతుంది. ద్వారం వైపు చూస్తుంది. సారాకు నెమ్మదిగా స్పృహ వస్తుంది. లేచి మరియను పట్టుకుని నిలుచుంటుంది. వార్కే నేల వంక చూస్తుంటాడు.)

మరియ : (సంతోషంతో) నాయనా మాథ్యూ వచ్చావా! నువ్వు....

మాథ్యూ : ఇంకేంచెప్పక్కర్లేదు-ముందు సారా ఎక్కడుందో చెప్పు. ఇక్కడ లేదా!

మరియ : (తొట్రుపాటుతో) ఉంది.

మాథ్యూ : ఉంటే మాట్లాడదే!

మరియ : నీ కళ్ళకు ఏమయిందిరా తండ్రీ!

మాథ్యూ : నా కళ్ళగురించి మాట్లాడదం లేదు. సారా ఏం చేసిందోచెప్పు. మన వంశ మర్యాద ఎలా మట్టిలో కలిసి పోయిందో చెప్పు.

మరియ : సారా కాలు జారి పడింది. నీళ్ళు ముఖంమీద చల్లాను....

మాథ్యూ : (కోపోద్రేకం అణచుకోలేకపోతాడు.వార్కే మీద చేయి గభాలున తీసేసి ముందుకువస్తాడు) నాకు కళ్ళు కనుపించవు గదా అని మీ యిష్టం వచ్చినట్లు నాటకం ఆడవామనుకున్నారా? అదేం కుదరదు అన్నీ విన్నాను. సారా ఏం చెబుతుందో వినాలి.

మరియ : నాయనా!....




మాథ్యూ : ఊరికే గొడవ చేయకు కష్ట పడి మీకు డబ్బు పంపుతూ వచ్చాను నా కళ్ళు రెండూ పోయాయి. మీరు నాకు చేసిన ఉపకారం ఇది. (పళ్ళు పటపటకొరుకుతాడు.) నువ్వు నాకేం చెప్పక్కర్లేదమ్మా! సారా ఏం చెబుతుందో చెప్పమను. సారా!- సారా! పలకవేం?

సారా : (హీనస్వరంలో) ఏవండీ!

మాథ్యూ : అంటే నేను చెప్పేవన్నీ వింటూనే వున్నావన్నమాట. ఇలా రా [సారా నెమ్మదిగా అతని దగ్గరకు వెళ్తుంది. మాథ్యూ చేతులతో తడుముతాడు. సారా తన చేతులు మాథ్యూ చేతులకు అందిస్తుంది]

మాథ్యూ : [కోపంగా] సారా! అమ్మ అంటున్నది నిజమేనా?

మరియ : [గబగబావెళ్ళి మాథ్యూ చేతులు పట్టుకుంటుంది] నాయనా! దాన్ని కొట్టకురా.

సారా : నేనేం చెప్పలేను.

మాథ్యూ : నాకు జవాబు చెప్పితీరాలి. [సారా వార్కే వైపు నిస్సహాయంగా చూస్తుంది. వార్కే ఆ చూపులకు తట్టుకోలేక గదిలో ఒక మూలకు వెళ్తాడు. సారా కళ్ళవెంట నీరు కారుస్తుంది]

సారా: ఆ ప్రశ్న నన్నడక్కండి. నన్ను కొట్టండి. చంపండి. నన్ను బయటికి గెంటండి. నేను చెప్పలేను. [సారా ఏడుస్తూమాథ్యూకాళ్ళపై నపడుతుంది. ఆమెను మాథ్యూ లేవదీస్తాడు]

మాథ్యూ : సరిగ్గా నిలబడవే పాపిష్టిదానా! నువ్వు నీతల్లో జెజెమ్మ మాట్లాడతారిప్పుడు. [జుట్టు పట్టుకుని తన్నబోతాడు] నేనడిగిందానికి జవాబు చెప్పు [సారా మౌనంగా వుండిపోతుంది. మాథ్యూ ఆమె జుట్టుపట్టుకుని గుంజుతాడు]పైగా ఎంత ధైర్యమే- ఏమీ చెప్పలేనంటావా? [అతనికోపం మరీ ఎక్కువవుతుంది] ఇలా కాదు- [ఆమె మెడ పట్టుకుంటాడు] చూస్తాను ఎందుకు జవాబు చెప్పవో [వార్కే వెళ్ళి మాథ్యూను వారిస్తాడు]

వార్కే : మాథ్యూ! సారాను కొట్టకు. దీనంతటికీ నేనే బాధ్యుణ్ణి. ఆమె తప్పులేదు నేనే తప్పుదారి పట్టించాను. ఆమెను మోసంచేశాను. మీ అందరికీ అన్యాయం చేశాను, ఇక్కడ నాకిచ్చినఆశ్రయాన్ని దురుపయోగపరిచాను. నా తప్పుక్షమించరానిది సారాను ఏమీ చేయవద్దు. [అందరూ బొమ్మల్లా నిలబడిపోతారు. మరియమండిపడుతుంది]

మరియ : నీచుడా! ఈ యింట్లో నువ్వు వుండడానికి వీల్లేదు. పో! నిన్ను చేరదీసి అన్నంపెట్టి ఇక్కడ వుండనిచ్చినందుకు చేసిన వుపకారం ఇదా! ఒక్క క్షణంఇక్కడుండొద్దు వెళ్ళిపో దురాత్ముడా!

వార్కే : వెళ్ళిపోతాను పిన్నీ! నిజమే అందర్నీ మోసంచేశాను. నేను చెప్పగలిగిందేమీలేదు. మాథ్యూఒక్కమాట అయిపోయిందేదో అయిపోయింది. సారా తన పాపానికి కుమిలిపోయేది. ఇప్పుడావిణ్ణి కొట్టడం అన్యాయం. తప్పు నాది. వెళ్ళిపోతున్నా. పిన్నీ మీ ఋణం తీర్చుకోలేను. మాథ్యూ నన్ను క్షమించు.

[వార్కే ముందుకు నడుస్తాడు. సారా అతనివైపు చూస్తుంది. వార్కే ద్వారం దగ్గర ఆగుతాడు. ఆమె ముఖం ప్రక్కకు తిప్పుకుంటుంది. నిట్టూర్చి వార్కే వెళ్ళిపోతాడు]

మరియ : [అతను వెళ్ళినవైపు చూస్తూ] విశ్వాసంలేని నీచుడు. పాలు పోసి పెంచిన చేతినే కాటువేసి పోయాడు. వాడికి నరకంలో కూడ నిలువ నీడ వుండదు.

మాథ్యూ : వాడిని తిట్టడందేనికి? దీనికి వాడుకాకపోతే మరొకడు దొరికేవాడు.

మరియ : [సారాతో] ఇంకా ఇక్కడే నిలబడ్డావ్. వాడితోపాటుపోక. నువ్వు వుండవలసింది ఈ ఇంటో కాదు. [ద్వారం అవతలకు చూపుతూ] అక్కడ రోడ్డుమీద.

మాథ్యూ : ఏమే పాపిష్టిదానా! ఎప్పటినుంచీ ప్రారంభించావీపని?

సారా : [మాథ్యూముందు చేతులుజోడించి నిలబడి] అలా అనకండి. నేను తప్పుచేశాను. శిక్షించండి. ఒక్కసారే ఆ తప్పుచేశాను. నిజం.

మాథ్యూ : [ఎగతాళిగా నవ్వుతూ]అసలు సంగతి బయట పెడుతోంది. చాల బాగుంది. ఇంకా చెప్పు.

మరియ : ఈ సిగ్గుమాలింది అడుగు పెట్టినప్పటినుంచి ఇల్లు సర్వనాశనమైపోయింది [నుదురు బాదుకుంటుంది]

[మాథ్యూ నవ్వుతూనే వుంటాడు. నిస్పృహతో. కోపంతో. సారా మాథ్యూవైపుచూస్తుంది. లేచి నిలుచుంటుంది]

సారా : [కోపోద్రేకంతో] చాలు! ఆ నవ్వు ఆపండి. నన్నేం చెయ్యమంటారు? చావనా! నేను తప్పు చేశాను- అనుభవిస్తున్నాను, ఇంకానన్ను చిత్రహింస పెట్టడమెందుకు? నన్ను బయటికి తరిమేయండి. కావాలనుకుంటే నన్నుచంపండి. నేనుఆడదాన్నే, నాకూ జీవితంమీద ఏవో కోరిక లుంటాయి. నెలకాదు, రెండు నెలలుకాదు. నాలు

# అమ్మా! భారతనారీ!

అమ్మా !
భారత నారీ !
సహనానికి ప్రతిరూపమా
కష్టచరితకు నామాంతరమా
మారలేదు నీ కథ
తీరలేదు నీ వ్యథ
చరిత్ర కందని వేదకాలంలో
సంచరించారట పురుషులతో
సరి సమానంగా మహిళలు
చరిత్ర కందిన ఆ తొలి రోజుల్లో
తల్లి పేరున వ్యవహరించడం
కనిపిస్తుంది సంప్రదాయకంగా
కొన్ని రాజ వంశాలలో—
అనీ విన్నాను.

ఆ తర్వాత
కావ్యపఠనం చేద్దునుగదా
కళ్ళు కొలవలై నాయి
గుండె చెరువయింది
మనస్సు మహార్ణవ మయింది.

* * *

అదుగో అదుగో
అశోకవనంలో శిలా వితర్దిమీద
ఆసీనయైన రూపుదాల్చిన శోకం
ధూళి ధూసరితమైన రూపం
గాజు బొమ్మ కనిపిస్తోంది
బూజు బొమ్మగా.
ఎలనాగ తెలియవస్తోంది
ఎండిన పుల్లగా
ఆమె సీత

విరహానల తప్త ఆయిన కాంత.
అగ్నిసాక్షిగా చేపట్టిన భర్త కోరగా
అగ్ని పరీక్షకు నిలిచింది నిశ్చలంగా

ఆ తరువాతి దృశ్యం
కోత పెట్టింది నా హృదిని మరింతగా
రాజ్యరమను ఏలుతున్న రాముడు
తన జీవితరమను సీతను
తరలింపజేశాడు అడవులకు
దయా దాక్షిణ్యాలు చంపుకుని
సీతమ్మా
కష్టాలకు కాపురమమ్మా
నీ జీవితం.
ఎవరికి వద్దమ్మా అది.

ఒక సాధ్వి
మృత్యుదేవతను జయించింది
ఒక సాధ్వి
సూర్యగమనాన్ని నిలవగలిగింది
మరో సాధ్వి చేసింది
మరో మహితకార్యం.
వారికి నా ప్రణామ సహస్రం
అయినా మరిచిపోలేను

అగచాట్లకు అనుమానాలకు లోనైన
మగువల వెతల కతలను
ఆనాటివైనా ఈనాటివైనా.

* * *

ఇంకా ఎందరెందరో
మహిళల కథలూ గాథలూ
సుళ్ళు తిరుగుతున్నాయి
విధి విరామం లేకుండా.
అయినా లాభం ఏమిటి ?
ఆ కథలన్నీ నెమరు వేసుకుని
చికాకుపరుచుకోలేను చేతన్నని
లోతుగా తవ్వుకోలేను
ఎండిపోయిన నా కళ్ళ బావుల్ని !

* * *

పురుషుని దృక్పథం మారితేనే
పున్నమి వస్తుంది స్త్రీ జీవితంలో.
సంఘ శరీరానికి
తానొక నేత్రమైతే
స్త్రీ మరో నేత్రమనీ
తానొక హస్తమైతే
స్త్రీ మరో హస్తమనీ
పురుషుడు నిజంగా అనుకున్నప్పుడు
పున్నమి వస్తుంది స్త్రీ జీవితంలో.
అంతవరకూ నువ్వు
అమ్మా !
భారతనారీ !
సహనానికి ప్రతిరూపం
వేదనకు నామాంతరం.

—చల్లా రాధాకృష్ణశర్మ

గేళ్ళపాటు నా అనేవాళ్ళెవరూ లేరు. ప్రేమచూపేవాళ్ళుఆదరించేవాళ్ల లేరు. పెళ్ళి అయీ అవ్వంగానే వెళ్ళిపోయి ఇప్పుడొచ్చి ప్రశ్నలు అడుగుతు తున్నారు. [సారా ఏడుస్తుంది. ఆమె మాటలకు మాథ్యూ ఆశ్చర్యపోతాడు. కుర్చీకోసం తడుముకుంటాడు. అది గ్రహించి సారా అతని చేయి పట్టుకుని కుర్చీదగ్గరకు తీసుకెళ్ళి కూర్చొ పెడుతుంది. కాసేపు నిశ్శబ్దం.]


మరియ : [మాథ్యూ దగ్గరకు వెళ్ళి] నీ కళ్ళు ఏమయ్యాయి నా తండ్రీ! నీ తల్లికి చెప్పరా [మాట్లాడకుండా కూర్చున్నమాథ్యూను పట్టుకునికుదుపుతుంది. సారావైపుతిరిగి] ఛీ! పాపిష్టిదానా!! నిన్ను పెళ్ళిచేసుకున్నందుకే నా కొడుకు కళ్ళు పోయాయి. ఏమిటలా రాయిలా చూస్తున్నావ్!

[దూరంనుంచి] బోధకుని కంఠం: ఓ విశ్వాసులారా! సంసిద్ధులుకండి.

[సారా కోపంతో పళ్ళుకొరుకుతుంది] జాగరూకులై వున్నవారిని స్వీకరిస్తాడు [మాథ్యూతలపై కెత్తుతాడు] మిగిలిన వారికి నరకమేగతి.

మరియ : మన బోధకుడే అది చెప్పేది. [మరియ మాటలు వినిపించుకోడు. దాహం అవుతున్నట్లు చేతితోగొంతుక రాసుకుంటాడు. సారా ఇది గ్రహించి లోపలికి వెళ్ళి మంచినీళ్ళు తెస్తుంది.]

సారా : మంచినీళ్ళు (మాథ్యూ గ్లాసులో




నీళ్ళు తాగి లేస్తాడు. ముందువైపుకు నడుస్తాడు? సారా దారిలోవున్న స్టూలు అడ్డం తీస్తుంది.

మాధ్యూ : (ఆగుతాడు. తడబడే గొంతుకతో) ప్రభూ! నా కెందుకీ యాతన లన్నీ! ఎన్నెన్నో భయంకర దృశ్యాలు చూసి సంహించాను. నరకయాతన అనుభవించాను. తెగిపడిన మొండాల నుంచి రక్తం కాలువలుగా ప్రవహించడం కళ్ళారాచూశాను. యుద్ధబీభత్సం ఎట్లా వుంటుందో తెలుసుకున్నాను. బాంబులు పడినప్పుడు కాళ్ళు చేతులూ తలలూ ఎగిరిపోయేవి. శరీరాలు తునాతునకలయ్యేవి. కొనవూపిరితో పడివున్న వారిని నక్కలు పీక్కుతినేవి. భగవంతుడా! అటువంటివి నాకింత బాధ కలించలేదు. [స్వరం తగ్గిస్తూ] ఒకసారి మా అమ్మ చచ్చిపోయినట్లు చెడ్డకల వచ్చింది. ఎంతో దిగులు పడ్డాను నా కళ్ళు పోయినప్పుడు డాక్టర్లు నేను బ్రతకనన్నారు. అవన్నీ భరించాను. కాని-కాని- [అలవికానివేదనతో నిట్టూరుస్తాడు] ఎంతపని చేశావే సారా?

సారా : [దగ్గరకు వెళ్ళి] ఇంకేమీ చెప్పకండి. క్షమించరాని నేరం చేశాను. పాపం అనుభవిస్తున్నాను. నేను సుఖసంతోషాలు కావాలని కోరుకోవడంలేదు. నన్ను పనిమనిషి మాదిరి [మాట గాద్గదికం అవుతుంది. మాధ్యూ కాళ్ళు పట్టుకుంటుంది.]

మాధ్యూ : [ఆప్యాయతతో ఆమె తలపైన చేతులు వేస్తాడు. ఏడవకు సారా- ఏడవకు [కాసేపు నిశ్శబ్దం] అమ్మా నాకు ఆకలవుతోందే.

[తెర]

## రెండవ అంకం

### ఒకటవ దృశ్యం

[మాధ్యూ ఇంటిగది. వెనుకవైపు, కుడి ప్రక్క ద్వారాలుంటాయి. సారా ఒక మూల కూర్చుని కూరతరుగుతుంది. కళ్ళకు నల్లద్దాలతో మాధ్యూ అటూ యిటూ నెమ్మదిగా ప్రచార్లు చేస్తుంటాడు.]

మాధ్యూ : [ఇ టిలోపలి వైపు తిరిగి అమ్మా-అమ్మా!]

సారా : ఎందుకు పదేపదే అవిడ్ని పిలుస్తారు,

మాధ్యూ : నాకు కాఫీ కావాలి.

సారా : [లేచి] నన్నడగొచ్చుగా?

మాధ్యూ : అమ్మా!

మరియ : [లోపలి] ఓయ్, ఏరా నాయనా!

మాధ్యూ : (బిగ్గరగా) నాకు కాఫీ కావాలమ్మా.

సారా : నేనడిగిందానికి జవాబు చెప్పరేం?

మాధ్యూ : వేరే జవాబు చెపనక్కర్లేదు. బాధ కలిగినప్పుడు అమ్మనే పిలుస్తారు ఎవరైనా సరే.

సారా : ఎప్పుడూనా ?

మాధ్యూ : అవును, ఎప్పుడూ అంతే.

సారా : ప్రక్కనే భార్య వున్నాకూడానా ?

మాధ్యూ : అవును. భార్యా పిల్లలున్నా అంతే. అమ్మలా ప్రేమించే వ్యక్తి మరొకరు వుండరు.

[మరియ కాఫీ పట్టుకొస్తుంది. గొంతు సవరించుకుంటుంది. కాఫీ కప్పు మాధ్యూ చేతిలో పెడుతుంది]

మరియ : చూడు సారా! ఆ మాత్రం కాఫీ కలుపుకొచ్చి వాడికివ్వలేవూ! ఈ పని కూడ ముసలి దాన్నే నేనే చెయ్యాలా! ఈ దగ్గు [దగ్గుతుంది]

మాధ్యూ : [కాఫీ త్రాగుతూ] అది దాని తప్పుకాదు. నువ్వేతేవాలని పిలిచాను.

మరియ : అది నిజమే ననుకో. [తల అడంగా ఆడిస్తూ] అది ఇక బాగుపడదు నిన్న తడిసినందుకో ఏమోదగ్గు ఈ పూట ఎక్కువయింది. [కాఫీ కప్పుతీసుకుని] కాసేపు నడుంవాలుస్తా [వెళ్తుంది.]

మాధ్యూ : సారా! [సిగరెట్టు ముట్టించి లేచి పచార్లు చేస్తాడు.]

సారా : ఆ

మాధ్యూ : ఏం మాట్లాడకుండా కూర్చున్నావ్?

సారా : ఏం మాట్లాడను, ఎవరితో మాట్లాడను?

మాధ్యూ : తల్లి ప్రేమగురించి చెప్పానంతే. అందులో నువ్వు బాధపడవలసిందేమీలేదు! త్వరలో నువ్వుకూడ తల్లివి- [ఆగిపోతాడు]

సారా : [ఆమె ముఖంలో వేదన కని]స్తుంది, అతనికి దగ్గరగా వెళ్తుందిపి ఆది నిజమే. భార్యకు భార్యగా స్థానం లేనప్పుడు ఏదైనా కావాలంటే తల్లిని పిలవడం సహజమే. నన్ను క్షమించండి. నిజం చెప్పనీయండి. నేను మీకు భారమే. నాకు ఆశ్రయమిచ్చారు. కాని మిమ్మల్ని మోసపుచ్చాను. మీ ప్రేమ కోరే హక్కు నాకు లేదు. నేను వెళ్ళిపోతాను. ఎవరిపైనా నాకు ద్వేషంలేదు. నన్ను వెళ్ళిపోనీండి.

మాధ్యూ : ఉన్నది వున్నట్లు చెప్పావు. సంతోషం నేను మనసులోని మాట దాచకుండా చెబుతున్నాను. నీ క్షేమం కోరుతున్నా . కాని భార్యగా నిన్ను ప్రేమించలేను. ఇలా అంటున్నానని నీవు బాధపడితే పడొచ్చు. ఈమూడు మాసాలుగా నిన్ను ప్రేమించేందుకు

## ఆనందరాత్రి

ఔరః శారదవేళ చంద్రాత పంబె
తోచు ప్రతిరాత్రియంచు సంతోషపడగ
ఈ యమావాస్యయామిని యేగుదెంచి
కటికిచీకటి జగమెల్ల క్రమ్ముకొనియె.

కాని అదియేమి యొక త్రుటికాలమందె
వీథివీథుల ప్రతిగేహ వేదికలను
ఎందుజూచిన దివ్వెలే యెసకమెసగె
పుడమి దీపాళి మహము కాబోలునేడు!

దివ్వెలా యివి నరకదైతేయభేది
నవనవాహవ విజయ కేతువులు గాని
దివ్వెలా యివి సాత్రాజితీ వినూత్న
లలిత లలితాభినుత యశోలతలు గాని.

బిచ్చమెత్తిన దొరకునే అచ్చమైన
ఇంత యానందరాత్రి మరింత వెలుగు
ఓ సఖా! రమ్ము! భుజసీమ పొరసికొనగ
తిరిగి వత్తము సర్వధాత్రీతలమ్ము.

—శనగన నరసింహస్వామి

చాల ప్రయత్నించాను. ఎవరైనా తప్పుచేస్తే క్షమిస్తారు. నిజమే. అయితే అందుకు గాఢమైన ప్రేమ వుండాలి. మన మధ్య అనుబంధం చర్చిలో ప్రారంభమయింది. కాని అక్కడే అంతమయిందికూడ. పెళ్ళయిన వెంటనే నేను యుద్ధంలోకి వెళ్ళిపోయాను. తిరిగివచ్చాక ఇప్పుడు ఆ కొద్దిపాటి అనుబంధంకూడ తెగిపోయింది. నీ దోషంలేదు. నిన్ను విడిచిపెట్టడంలేదు. ఇందుకు కారణం నీమీదవుండే జాలిమాత్రమే కాదు. నా స్వార్థంకూడావుంది. నా లోపం కూడ గుర్తించాను. నువ్వు తప్పు చేశావు. నాకేమో కళ్ళు పోయాయి.

కాబట్టి మనిద్దరం కలిసిపోతామని. క్రొత్త జీవితం ప్రారంభించగలమని ఆశించాను కాని ప్రేమ అనేది కావాలనుకుంటే తయారయ్యే వస్తువుకాదు. పెళ్ళి జీవిత సత్యాలనుట్టి జరుగదు. (మరియ లోపలనుంచి దగ్గుతుంది) మనిద్దరం ఒకటికాలేం. ముఖ్యంగా ఇకనుంచి.

సారా : (ప్రశాంతతతో) ఇక నుంచి అంటే?

మాధ్యూ : గుడ్డివాడినైనా నీ శరీరంలో వచ్చే మార్పులు ....

సారా : [చెవులు మూసుకుని] ఇంకేం చెప్పకండి. అలా మాట్లాడకండి. నేను వినలేను. నన్ను గెంటివేయండి. అంతే గాని నిలువునా దహింపచేయడం....

మాధ్యూ : నిన్ను బాధపెట్టాలనుకోవడం లేదు. నీవల్ల నాకు కొంత బాధ్యత వుంది. బయటికి పంపితే నీ ఆలనా పాలనా చూసేది ఎవరు?

సారా : నేను వెళ్ళిపోతే మీకు మనశ్శాంతి లభిస్తుందేమో! అయితే పంపించి వేయండి. ఎక్కడికో వెళ్ళి ఏదో విధంగా బ్రతుకుతాను. తప్పు చేసినా నాకు హృదయం అంటూ ఇంకా మిగిలే వుంది.

మాధ్యూ : ఏవేవో వూహించుకుని నిన్ను నువ్వు బాధపెట్టుకుంటావెందుకు? నీ పట్ల క్రూరంగా ప్రవర్తించలేను. క్రూరత్వం ఎలా వుంటుందో నేను యుద్ధంలో స్వయంగా చూశాను. వెళ్ళిపోతానంటున్నావు? నే వెళ్ళమన్నానా? వెళ్ళి ఏం చేస్తావు?

[దూరంనుంచి] బోధకుని కంఠం: ఆయన మళ్ళీ వస్తున్నాడు.

[ఇద్దరూ ఉలిక్కిపడతారు]

మాధ్యూ : సారా! వార్కె ఎక్కడున్నాడో నీకు తెలుసా? [సారా మాట్లాడదు] వినపడలేదా?

సారా : (క్రిందివైపు చూస్తూ) ఈ దగ్గరలోనే ఎక్కడో వుండివుండాలి.

మాధ్యూ : ఏం చేస్తున్నాడు?

సారా : నాకు తెలియదు. ఊరికే తిరుగుతూ వుండొచ్చు.

మాధ్యూ : ఇక్కడికి ఎప్పుడైనా వస్తుంటాడా?

సారా : లేదు

(దూరంనుంచి) బోధకుని కంఠం: ప్రభువు మళ్ళీ వస్తున్నాడు.

మాధ్యూ : కావచ్చు. కాని- ఈ ప్రపంచం ఎంత విచిత్రమయింది! మనిషి రాక్షసిగా మారాడు!

సారా : అంత కటువుగా మాట్లాడకండి. నేచేసిన పాపానికి ఇతరులను అనడం దేనికి?

మాధ్యూ : ఇంకా వాణ్ణి వెనకేసుకొస్తున్నావా?

సారా : అంత నిష్ఠూరంగా మాట్లాడతారెందుకు? మీరే అడిగారు. చెబుతున్నా. అతనుకూడ తప్పు చేశాడు. కాదనడంలేదు. తప్పంతా నా మీదే వేశారు. ఎలా భరించను. నేనుమాత్రం ఆడదాన్నికాదా? మనిద్దరి మధ్యా అఖాతం ఏర్పడింది. ఇంకోరూపంలో అది మా యిద్దరి మధ్యా వారధి అయింది.

మాధ్యూ : అదా సంగతి! నాకు కళ్ళు కనుపించవు. నీ యిష్టంవచ్చినప్పుడు నన్ను మోసంచేయగలవు. అవునా?

సారా : కానేకాదండి. మీరు వచ్చాక నేను అతడ్ని మళ్ళీ చూడలేదు! చూడనుకూడ. నన్ను క్షమించండి. నా ప్రార్థన ఇదొక్కటేనండి.

మాధ్యూ : నాకు అతనంటే యిష్టం వుండేది. కాని నన్ను మోసం చేశాడు. ఈ మూడు మాసాలలో ఒక్కసారికూడ నన్ను చూడలేదు. అయినా అతణ్ణి క్షమించమని అడుగుతున్నావు. ఎందుకు క్షమించాలి?

సారా : మీరంటే యిప్పటికీ అతనికెంతో అభిమానంవుంది. క్షమించమని అడగాలని తహతహలాడుతున్నాడు. కాని అందుకు ధైర్యంచాలడంలేదు.

మాధ్యూ : క్షమించమని అడిగేందుకా?


సారా : అవును. అనాడు ఎన్నోసార్లు ప్రయత్నించాడు. కాని మీరు అప్పుడు కోపంతో వుడికిపోతున్నారు.

మాధ్యూ : ఇవన్నీ నీకెలా తెలుసు?

సారా : నేను ఆడదాన్ని కాబట్టి.

మాధ్యూ : అంటే, ఇంకా నీ మనస్సు అతనిచుట్టూ తిరుగుతూనే వుందన్న మాట?

సారా : ఎందుకు ఎప్పుడూ అంత కటువుగా మాట్లాడతారు? నన్ను చిత్రహింసపెట్టడానికా? ఆ రోజున వెళ్ళి




పోతున్నప్పుడు అతనివంకైనా నేను చూడలేదు.

మాధ్యూ : [నిరుత్సాహంగా ప్రక్కకు తిరిగి] సంఘం కట్టుబాట్లు ప్రకృతి బంధాలకు నీడలాంటివి సుమా! ఇంత వరకు ఈ కట్టుబాట్లు నన్ను దహించి వేస్తున్నాయని భావించాను. (ఆమె వైపు తిరిగి) నేను పొరపడ్డాను. నిజానికి మీ యిద్దరినీ నేను హింసిస్తున్నాను. నన్ను క్షమించు. నీ జీవితానికి అడ్డుగా నిలవను. నేనే వెళ్ళిపోతాను.

సారా : [గభాలున వెళ్లి అతనిచేయి పట్టుకుంటుంది] అలా అనకండి. నేను మిమ్మల్ని మోసగించాను. కష్టపెట్టాను. నామూలంగా వెళ్ళిపోతానంటున్నారు. వార్కె ఎప్పుడు ఇక్కడికి రాదండి.

[దూరంనుంచి బోధకుని కంఠం] మళ్ళీ వస్తున్నాడు.

మాధ్యూ : నే చెప్పింది నువ్వు సరిగా అర్థంచేసుకోలేదు. అతణ్ణి ఇక్కడకు రావద్దనడంలేదు. నీపైన ద్వేషంతో వెళ్ళిపోతాననడంలేదు. మీ యిద్దరి సుఖానికి నేను అడ్డుగా నిలవడం యిష్టంలేక వెళ్ళిపోతానంటున్నాను.

సారా : మీరువెళ్ళిపోతే అత్తయ్యసంగతి.

మాధ్యూ : (కొంచెంసేపు ఆలోచించి) అమ్మ! అవును. నేను వెళ్ళిపోతే అమ్మ గతేం కాను! నాకు చూపులేదు. ఆమె కోసం ఇక్కడేవుండి కొంత కాలం వుండక తప్పదు. నువ్వు ఈ పరిస్థితి భరించక తప్పదు.

మరియ : (లోపల నుంచి) నాయనా మాధ్యూ! (ఆగి ఆగి దగ్గుతుంది)

సారా : అమ్మ పిలుస్తోంది.

మరియ : (లోపలనుంచి) మాధ్యూ!

మాధ్యూ : ఏరా నాయనా! (చేయిముందుకు చాపుతాడు సారా అతని చేయిపట్టుకుని లోపలికి తీసుకెళ్తుంది.)

(తెర)

## రెండవ దృశ్యం

[మాధ్యూగది. కుడివైపు ముందుకు నిలబడి వుంటాడు. రాఘవతో మాట్లాడుతుంటాడు ]

రాఘవ : దానికేం పర్వాలేదు.

మాధ్యూ : అదెలా సాధ్యం. కంటిచూపు లేని వాణ్ని మీకెలా సాయపడగలనో అర్థంకావడం లేదు.

రాఘవ : మందుగుండు సామాగ్రి అంతాసిద్ధంగా వుంది అవి ఏపాళ్ళలో కలపాలో దగ్గరుండి చెబితేచాలు. గ్రెనేడ్లు చేయడం, వాటిని వాడడం నేర్పాలి. అంతే సూచనలు ఇస్తేచాలు.

మాధ్యూ : అది నిజమే రాఘవా! కానీ....

రాఘవ : రావడానికి అభ్యంతరాలేవైనా వున్నాయా?

మాధ్యూ : సరి.

రాఘవ : ఇష్టంలేకపోతే బలవంతం చేయను. అది ప్రమాదకరమైన పని కదా!

మాధ్యూ : రాఘవా! నేను యుద్ధంలోపని చేసినవాణ్ని సుమా! భయంఅంటే ఏమిటో మాకు తెలియదు. నీతో రావడానికి అభ్యంతరంలేదు. శత్రువుల క్రౌర్యాన్ని చూసి విజృంభించి ఇటలీలో, ఈజిప్టులో భయంకర యుద్ధం చేశాం. ఇక్కడ వున్న అన్యాయాలు, రాక్షసప్రవృత్తి నన్ను వెర్రెత్తిస్తున్నాయి. నేను పోరాడతాను. నేనిప్పుడు వచ్చేస్తే మా అమ్మను చూసేవాళ్ళెవరూ వుండరు.

రాఘవ : అది నిజమే అయితే. దేశభక్తితో చేసేసేవలో స్వంత సమస్యలు త్యాగం చేయకతప్పదు. నేను మా అమ్మను చూసి ఆరు సంవత్సరాలయింది.

మాధ్యూ : అలా అని నేను వెనుకాడడం లేదు. కాని వెంటనే చెప్పడం..

(బోధకుడు ప్రవేశిస్తాడు)

బోధ : దేవుడు నీకు మేలు చేయుగాక. మాధ్యూ కులాసాగా వున్నావా?

రాఘవ : అయితే మాధ్యూ! నే వెళ్ళొస్తా (గబగబా వెళ్ళిపోతాడు)

బోధ : రాఘవ వంక అనుమానంగా చూస్తాడు) ఎవరితను మాధ్యూ!

మాధ్యూ : [యధాలాపంగా] ఏదో ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు.

బోధ : ఇక్కడికి ఎందుకొచ్చినట్లు?

మాధ్యూ : పెద్ద పనేంలేదు. మేంయిది వరకు కలిసి పనిచేశాం.

బోధ : మరియ వెల్లమ్మ ఎలావుంది?

మాధ్యూ : ఒక మోస్తరుగా వుంది. [సారా వస్తుంది]

బోధ : ఏం సారా! బావున్నావా?

సారా : [మాధ్యూతో] అత్తయ్య ఇక్కడికి వస్తారట. [చేయి పట్టుకుని మాధ్యూను లోపలికి తీసుకువెళ్తుంది]

బోధ : [చేతులు పైకెత్తి పైకి చూస్తూ] భవిష్యద్వాక్యం నిజమయ్యే కాలం ఆసన్నమయింది. మానవ పుత్రుడు తూర్పు దిక్కునుంచి వస్తున్నాడు. తీర్పుచెప్పే రోజు దగ్గరకొచ్చింది.

[మరియను సారా, మాధ్యూ చెరో వైపు పట్టుకుని తీసుకువచ్చి కుర్చీలో కూర్చోబెడతారు.]

బోధ : [మరియ దగ్గరకు వెళ్ళి] మరియ

చెల్లమ్మా దగ్గు ఎలావుంది? రావాలనుకుంటున్నా తీపబడి కాలేదు.

మరియ : చాలాసుస్తీగా వుంది. డాక్టరు ఏదో మందు రాసిచ్చాడు. ఎవరు తెచ్చిపెడతారు, బజారుకు వెళ్ళాలిగా [దగ్గుతుంది.] ఆవిడ బయటకి ఎలా అడుగుపెడుతుంది! [సారా తల వంచుకుని లోపలికి వెళ్ళిపోతుంది.]

మాధ్యూ : ఎందుకమ్మా దాన్ని విందించడం? అయిపోయిందేదో అయిపోయింది. మాటిమాటికి అనుకుంటే ప్రయోజనం ఏమిటి?

మరియ : ప్రయోజనం అడుగుతున్నావా! అంతానాశనమైపోయింది. [కోపంతో] పాపిష్టిది దాపురించింది. ఈ పాపం అనుభవించి తీరుతుంది.

బోధ : చెల్లమ్మా! అంతకోపం తెచ్చుకో కూడదు. మన పాపాల నిమిత్తమే కదా ఏసుప్రభువు శిలువ ఎక్కింది? మనంకూడ పాపం చేసిన వారిని క్షమించాలి, చెల్లమ్మ.

మరియ : ఏం క్షమించమంటారు?

మాధ్యూ : కోపందేనికమ్మ నీకు! ఇలా ఆవేశపడితే దగ్గు ఎక్కువవుతుంది.... సారా!

సారా : [లోపలినుంచి] ఏవండీ!

మాధ్యూ : అమ్మకు తినేందుకు ఏమైనా పట్టుకురా.

మరియ : [దగ్గుతూ] నాకేం అక్కర్లేదు,

మాధ్యూ : ఏదైనా తాగితే దగ్గు కొంచెం సర్దుకుంటుంది

మాధ్యూ ; ఇక్కడ చల్లగా వుంది. దగ్గు మరింత ఎక్కువవుతుంది. లోపలికి పద [మరియను పట్టుకుని లోపలికి తీసుకువెళ్తాడు)

బోధ : (తలాడిస్తూ] పాప ఫలం చాలా దుర్భరం [సారా వస్తుంది.]

సారా : స్వామీ!

బోధ : చెప్పమ్మా!

సారా : స్వామీ! నేను తప్పు చేశాను. పశ్చాత్తాపం చెందుతున్నాను. అత్తయ్య నన్ను క్షమించడంలేదు. ఆయన నన్ను ప్రేమించడంలేదు.

బోధ : దేవునిమీద పూర్తి విశ్వాసం వుంచు తల్లీ!


సారా : అందుకు నేనేంచేయాలి స్వామీ!

# దీపావళి

కరడు కట్టిన బధిరాంధకారమెల్ల
ముక్కలైపోయి, మా చిచ్చుబుడ్డి నుండి
వెలుపలికి చిమ్మ వెలుగు పూవులకు బెదరి
పరువు లెత్తిన దాకాశపథము వెంట!

ఈ "విష్ణుచక్ర" వహ్నిజ్వాల లంబడి
రాక్షసత్వము నేల రాలవలయు,
ఈ "మతాబు"ల వెల్గులేకమై చిమ్మగా
కారుచీకటి ముద్ద కరగవలయు,
ఈ "పటాసు"ల ప్రమోతలేపోటులై, దుర
న్యాయపు గుండియలదరవలయు,
ఈ దీప కళికలాళా దీపములుగా, ని
రాశల నీడలల్లాడవలయు,
అంధకారపు టాగడా లాగవలయు,
వెలుగు వెన్నెల పూవులు విరియవలయు
నెమ్మదుల శాంతి సౌఖ్యాలు నిండవలయు
దివ్య దీపావళీ! నీదు దీప్తికతన!

—ఎం.పి. జానుకవి



(మాధ్యూ వస్తాడు)

మాధ్యూ : అమ్మకుమరీ ఎక్కువగావుంది. మందులు కావాలి. ఎలా వస్తాయి?

బోధ : ఎవరినైనా పంపి తెప్పించ వచ్చు గదా?

మాధ్యూ : ఇక్కడ వెళ్ళేవారెవరూలేరే!

బోధ : నేవెళ్ళి ఎవరినైనా పంపుతాను. వెళ్ళేముందు ఒకమాట చెప్పాలి.

మాధ్యూ : చెప్పండి స్వామీ!

బోధ : క్షమించ గలిగినవారు ధన్యులు.

మాధ్యూ : అది నిజమే.

బోధ : అయితే సారాను ఎందుకు క్షమించవు?

మాధ్యూ : క్షమించలేదని మీకెవరు చెప్పారు?

బోధ : ఊరికే క్షమించాననుకుంటే సరిపోదు. ప్రేమించాలికూడ.

మాధ్యూ : అది నావల్లకాదు.

బోధ : మీ యిద్దరికీ దేవుని సమక్షంలో వివాహమయింది. కారణాలేవైనప్పటికీ భార్యా భర్తలు ఇలా ఎడముఖం పెడముఖంగా వుండడం ధర్మసమ్మతం కాదు. దేవుడు మిమ్మ కలిపాడు. విడిపోవడం మీవంతు కాకూడదు.

మాధ్యూ : దేవుడు కలిపాడు- (ఆలోచనలో అటూ యిటూ నడుస్తాడు)

బోధ : ఏమిటి ఆలోచిస్తున్నావ్. మాధ్యూ

మాధ్యూ : ఒక సందేహం స్వామీ!

బోధ : ఏమిటి నాయనా అది?

మాధ్యూ : ప్రభువు ఎవరిని కలిపాడు? ఈ యుద్ధం ఎందుకు వచ్చింది? యుద్ధంలో చేరవలసినంత పేదరికం మాకు ఎందుకు దాపురించింది. సారాను, వార్క్‌ను సన్నిహితులు చేసిందిఎవరు? ఒకవైపు నాభార్య. మరోవైపు ప్రాణమిత్రుడు, ఇదంతా ఎందుకు జరిగింది. దీనికంతటికీ మూలకారణం ఎవరు?

బోధ : ఇటువంటిఆలోచనలు మనస్సులో వుంచుకోకు మాధ్యూ! జీవితంతో రాజీపడడం ఎప్పుడూ సుఖప్రదం. గడ్డిమొక్కలను చూడు. పెనుగాలి వీచినప్పుడు అవి తలలు వంచుతాయి. విరిగిపోవు.

మాధ్యూ : అది నావల్లకానిపని, నేను యుద్ధంలో పనిచేసిన వాణ్ని స్వామీ.

బోధ : అయితే ఏమయింది? బాగా ఆలోచించు. తొందరపడి ఏ పని చేయవద్దు. నేను ఎక్కువసేపు ఇక్కడే వుంటే మందుతెచ్చే ఏర్పాటుకు ఆలస్యమవుతుంది. (వెళ్ళిపోతాడు]

మాధ్యూ ; సారా!


సారా : ఏవండీ!

మాధ్యూ : నాపైన కోపగించుకోకు. నేను వెళ్ళిపోవాలి. ఇక్కడవుంటే మనిద్దరికీ ఇబ్బంది తప్పదు.

సారా : అత్తగారి గురించి ఆలోచించారా!

మాధ్యూ : అవును. అమ్మవుందికదూ! [ఆలోచనతో కుర్చీలో కూర్చుంటాడు. చేయి కణతలకు ఆనించుకుంటాడు. [దూరంనుంచి] బోధకుని కంఠం: మళ్ళీ వస్తున్నాడు.

మాధ్యూ : మందులు తెప్పించాలి. ఎవరి




నైనా పంపుతానని స్వామిచెప్పాడు. తన గొడవలో ఈ సంగతి గుర్తుందో లేదో!

[వార్కే నెమ్మదిగా కుడిద్వారంనుంచి వస్తాడు. సారా భయంతో మాథ్యూ వైపు చూస్తుంది.]

వార్కే : నేను- వార్కేని.

మాథ్యూ : [మాటవిన్న వెంటనేకుర్చీలో నుంచి చ్రరున లేస్తాడు.] వార్కే!

వార్కే : అవును, నేనే!

మాథ్యూ : మళ్ళీ ఎందుకొచ్చావిక్కడికి.

వార్కే : మందులేవో తేవాలని చెప్పి బోధక స్వామి నన్ను పంపాడు.

మాథ్యూ : [ఆలోచిస్తాడు. కాసేపు నిశ్శబ్దం) సారా! ఆ మందు చీటి,డబ్బు ఇలా తీసుకురా, వార్కే వెళ్ళిమందు తెస్తాడు. [లోపలినుంచి దగ్గు వినపడుతుంది. సారా వెళ్ళి చీటి, డబ్బు తెస్తుంది. కాసేపు తటపటాయించి మాథ్యూ చేతిలో పెడుతుంది]

మాథ్యూ : వార్కే. ఇదిగో [వార్కేచీటి, డబ్బు తీసుకుని ఏమీ మాట్లాడకుండా బయటికి వెళ్ళిపోతాడు మాథ్యూ నిట్టూర్చి] ఇదికూడ చూద్దాం!

సారా : అలా అనకండి [ఏడుస్తుంది. వెళ్ళి మాథ్యూ వెనకగా నిలబడుతుంది]

[దూరంనుంచి] బోధకుని కంఠం: మళ్ళీ వస్తున్నాడు.

(తెర)

## మూడవ దృశ్యం

[మాథ్యూ గది.ఎడమవైపు మంచం. దానిపైన మరియ దిళ్ళకు ఆనుకుని కూర్చుని వుంటుంది. తెరలు తెరలుగా దగ్గు. తమ్మపడిగలో ఉమ్మివేస్తుంది. మాథ్యూ, సారా ప్రక్కన నిలబడి వుంటారు.]

మరియ : నాయనా మాథ్యూ!

మాథ్యూ : ఏమిటమ్మా!

మరియ : మంచినీళ్ళు కావాలిరా.

[సారా మంచినీళ్ళు తెచ్చి మాథ్యూ చేతికిస్తుంది. అతను మరియకు అందిస్తాడు. మరియ కొంచెం మంచినీళ్ళు త్రాగుతుంది.] పెరడు పూడవలేదు. నాకేమో విస్మృత్తువ. ఇదంతా దీని మూలంగా వచ్చినవర్ధ అరిష్టం. [దగ్గుతుంది] అంతా నాకర్మ [దగ్గుతుంది]

మాథ్యూ: అమ్మా!ఎందుకనవసరంగా హైరానపడతావు. మాట్లాడిన కొద్దీ నీకు దగ్గు ఎక్కువవుతుంది.

మరియ : అవనీరా [దగ్గుతుంది] దగ్గి దగ్గి గుటుక్కుమంటాను. ఇక దానిది ఇష్టారాజ్యం అవుతుంది.అడిగే వారుండరు. ఇంతకీ మందెవరైనా తెచ్చారా! బోధకుడు మళ్ళీరాలేదు. [తీవ్రంగా దగ్గు తెర]

మాథ్యూ : మందు తేవడానికి ఆయనకాదు వెళ్ళింది. వార్కే వెళ్ళాడు.

మరియ : ఎవరూ! వార్కేనా- అపాపిష్టి...

[దగ్గు మాట్లాడనివ్వదు. సారా. మాథ్యూ ఆమె వీపు రాస్తుంటాడు. వార్కే మందు తెస్తాడు. వచ్చి మౌనంగా నిలబడతాడు.]

వార్కే : [కాసేపయ్యాక]ఇదిగో మందు.

మాథ్యూ : ఆఁ వార్కే వచ్చాడా! సారా ఆమందు తీసుకో [సారా నెమ్మదిగా వెళ్ళిమందు తీసుకుంటుంది] గ్లాసులో పోసి అమ్మకివ్వు మందు.

మరియ : నాకక్కర్లేదు.

మాథ్యూ : త్రాగమ్మా, దగ్గు తగ్గుతుంది.

మరియ : వద్దని చెబుతున్నా [దగ్గుతుంది]

[మందున్నగ్లాసు సారా మాథ్యూచేతికందిస్తుంది]

మాథ్యూ : నేనెలా ఇస్వను. ఒలికిపోతుంది. వార్కే!

[వార్కేవెళ్ళిగ్లాసు అందుకుని మరియ నోట్లోపోస్తాడు. మరియ త్రాగుతుంది వార్కే,సారా ఒకరివైపు ఒకరుచూసుకుంటారు. సారా తల దించుకుంటుంది.]

మరియ : వార్కే! ఇంతకాలం ఎక్కడున్నావు?

వార్కే : అక్కడక్కడా తిరుగుతున్నాను.

[మాథ్యూ రంగస్థలం ముందు భాగంలోకి వస్తాడు. సారా మరియకు విసురుతుంది]

వార్కే : [మాథ్యూ దగ్గరకు వెళ్ళి] మాథ్యూ!

మాథ్యూ : ఆఁ

వార్కే : నాతో మాట్లాడవా?

మాథ్యూ : ఏంమాట్లాడాలి?


వార్కే : చిన్నప్పటి నుంచి మనం స్నేహితులం.ఆస్నేహాన్నిబట్టిఅయినా నన్ను క్షమించలేవా మాథ్యూ! అన్నీ తెలిసిన వాడివి. మనిషి తప్పుచేస్తాడు. నేనూ అంతే నన్ను క్షమించు మాథ్యూ.

మాథ్యూ : నేను అబద్ధం చెప్పలేను. నిన్ను క్షమించడం నా వల్లకాదు.

వార్కే : పిన్ని నన్ను క్షమించిందికదా!

మాథ్యూ : కాని అమ్మ సారాను క్షమించలేదు తెలుసా? అందుకనే సారా ఇచ్చిన మందు తీసుకునేందుకు ఆవిడ ఒప్పుకోలేదు.

వార్కే : నువ్వు సారాను క్షమిస్తే–




నన్ను కూడా క్షమించవచ్చుగదా.

మాథ్యూ : మీ యిద్దరి మధ్యా అల్లుకున్న అనుబంధమే నన్ను ఎదం చేసింది. ఇంకా నన్నేమీ అడగకు. వార్కే! చాల త్వరలోనె నేనిక్కడ నుంచి వెళ్ళిపోతున్నాను.

వార్కే : ఎక్కడికి ?

మాథ్యూ : నేనొక ప్రమాదకరమైన బాధ్యత ఒప్పుకున్నాను. స్వరాజ్య దళం. జీతం అంటూ వుండదు. దేశ భక్తి- ప్రజాసేవ లక్ష్యంగా వున్న దళం. వారికి సూచన లిస్తాను వెళ్ళి. [దూరం నుంచి] బోధకుని కంఠం: మళ్ళీ వస్తున్నాడు.

వార్కే : పిన్నిని ఎవరు చూస్తారు?

మాథ్యూ : [సారాతో] నిన్ను అమ్మ క్షమించకపోయినా నువ్వు ఇక్కడ వుండేందుకు ఆమె ఒప్పుకుంది. కాబట్టి నువ్వు వుండచ్చు. నావంటి గుడ్డివాని వల్ల ఎవరికీ ఎటువంటి ప్రయోజనం వుండదు. నన్ను వెళ్ళనివ్వండి.

వార్కే : మాథ్యూ! నువ్వు చేస్తున్న పని సరైనదేనా? [బోధకుడు వస్తాడు.]

బోధ : మాథ్యూ! మరియ చెల్లమ్మ ఆరోగ్యం ఎలావుంది? మందు తీసుకుందా?

మాథ్యూ : ఆఁ

బోధ : [మంచందగ్గరికి వెళ్ళి] మరియ చెల్లెమ్మా! నువ్వేం బాధపడవద్దు. ప్రభువు విశ్వాసులను తప్పక స్వీకరిస్తాడు నా మాటలు మీకు తప్పక పూరిట కలిగిస్తాయి. నే వెళ్తాను.

మరియ : వెళ్తున్నారా ?

బోధ : వెళ్ళాలి. భగవదాదేశం పాటించడం నా విధి. ప్రభువు తిరిగి ఈ లోకంలో ఉద్భవిస్తాడు.

[వెళ్ళిపోతాడు.]

మరియ : వార్కే! ఈ మందు రోజుకు ఎన్నిసార్లు పుచ్చుకోవాలి ?


వార్కే : అయిదారుసార్లు.

మరియ : ఒక సారి డాక్టర్ని పిలుచుకు వస్తావా ?

వార్కే : అలాగే.

[దూరంనుంచి] బోధకుని కంఠం: మళ్ళీ వస్తున్నాడు.

[మాథ్యూ పచార్లుచేస్తుంటాడు. రాఘవ కుడిద్వారంగుండా నెమ్మదిగా వస్తాడు.



మాథ్యూను రెక్కపుచ్చుకుని ప్రక్కకు తీసుకువెళ్తాడు. అతనితో పైకి వినిపించకుండా ఏదో మాట్లాడతాడు సారా లోపలికి వెళ్తుంది కొంచెంసేపయ్యాక మరియ తీవ్రంగా దగ్గుతుంది. అందరూ ఆమె మంచం దగ్గరకు గబగబా వెళ్తారు. సారా విసురుతుంది వార్కే దిండు సర్దుతాడు. మాథ్యూ ఏమీ చేయలేక వేదన సూచకంగా మూలుగుతాడు.]

మరియ : ఈ బాధ నే భరించలేను-- ఏదైనా నా గొంతులో కాస్త పోయండ్రా (వార్కే మందు ఇస్తాడు) నాకీ--మందు వద్దు.- మంచి నీళ్ళివ్వు --నాయనా మాథ్యూ!.... భగవంతుడా (వార్కే మంచి నీళ్ళిస్తాడు. ఆ గ్లాసు మాథ్యూ చేతికిస్తాడు. అతనిచేయి పట్టుకుని మరియ నీళ్ళు తాగిస్తాడు.) విసరండ్రా (వార్కే గట్టిగా విసురుతాడు) మాథ్యూ! నేనిక-- బ్రతకనురా.

వార్కే : సారా! ఇంకొంచెం నీళ్ళుతీసుకురా

(సారా లోపలికి వెళ్తుంది)


మరియ : నీళ్ళు-- ఓ ప్రభూ' (ఆమె ముఖంలో జీవకళ తగ్గిపోతుంది) (సారా మంచినీళ్ళు తెస్తుంది)-వార్కే -నా మాథ్యూ గ్రుడ్డివాడురా--దేవుడు వాణ్ని-కా-పా-డ-తా-డు- (కన్ను మూస్తుంది)

(కొంచెంసేపు అందరూ ఆమె ప్రక్కన నిశ్శబ్దంగా నిలబడతారు. మాథ్యూ తల్లిని పట్టుకుని ఏడుస్తాడు సారా మంచందగ్గర మోకరిల్లుతుంది. వార్కే, రాఘవ నిలబడిపోతారు) (దూరంనుంచి) బోధకుని కంఠం: ప్రభువు మళ్ళీవస్తున్నాడు.

మాథ్యూ : (నెమ్మదిగాలేచి) రాఘవా ! (రాఘవ అతని దగ్గరకు వెళ్తాడు. మాథ్యూ అతని చేతిని గట్టిగా పట్టుకుంటాడు) సారా !--వార్కే!నే వెళ్ళిపోతున్నాను (సారా గబాలున వెళ్ళి అతని ముంజేయి పట్టుకుంటుంది)

సారా : ఏమిటండీ! ఇది.ఇప్పుడా వెళ్ళడం!

మాథ్యు : అవును ... ఇక్కడేముంది నాకు. ఈ ఇంటితో నాకున్న ఈ ఒక్క అనుబంధం తెగిపోయింది. ఇంకెందుకు ఇక్కడ ? వెళ్ళిపోతున్నాను.



సారా : మరి.... అత్తయ్య సంగతి !

వార్కే : పిన్ని సంగతి !

మాథ్యూ : అంత్యక్రియలా.... అవే జరిగి పోతాయి [రాఘవ చేయి పట్టుకుని బయటికి వెళ్ళిపోతాడు]

(సారా వార్కే ఒకరివైపు ఒకరు చూస్తారు. సారా మరియు కన్నులు మూస్తుంది. తెల్లదుప్పటి ఆమెపైన కప్పుతుంది. తలవైపు కొవ్వొత్తి వెలి గించిపెడుతుంది. ఇద్దరూ మోకరిల్లి ప్రార్థన చేస్తారు.

(దూరం నుంచి) బోధకుని కంఠం మళ్ళీ వస్తున్నాడు.

[తెర]

## మూడవ అంకం

### ఒకటవ దృశ్యం

[మాథ్యూ ఇల్లు. గోడపైన కొన్ని ఫొటోలు. వాటిమధ్య మాథ్యూ చిత్రం. మంచం, కుర్చీ, బల్ల అటూ, ఇటూ వుంటాయి. ఒకమూల లాంతరు. అంతా చిందరవందరగా కనిపిస్తుంటాయి. సారాకు నెలలు నిండివుంటాయి. కుర్చీలోకూర్చుని వుంటుంది. వార్కే ఆమెకు దగ్గరగా కూర్చుంటాడు. సమయం : ఉదయం పది గంటలు]

సారా : అబ్బాయా? అమ్మాయా?

వార్కే : అమ్మాయ్

సారా: అమ్మాయా! అబ్బాయే పుట్టొచ్చు.

వార్కే : ఎందుచేత ?

సారా ; మరి, అమ్మాయెందుచేత?

వార్కే : ఎందుకా! పాపఫలం కాబట్టి. అనుభవించాలిగదా ! [బోధకుడు వస్తాడు. సారా నెమ్మదిగా లేచి నిల బడుతుంది]

బోధ : దేవుడు మీకు మేలు చేయుగాక ! కూర్చో తల్లీ! ఎందుకు ఇబ్బంది.

(సారా కుర్చీపట్టుకునినిలబడుతుంది.)

సారా : పర్వాలేదు. నిలబడగలను-

బోధ: వార్కే! నిన్ను చూద్దామనివచ్చాను

వార్కే ! అలాగా !

బోధ : (సారాతో) నువ్వు లోపలికెళ్ళి విశ్రాంతి తీసుకో తల్లీ! ఇతనితో కొంచెం మాట్లాడాలి.

సారా : పర్వాలేదు స్వామీ ! మీరు వార్కేకు చెప్పడం, అతను మళ్ళీ నాకు చెప్పడం. ఇదంతా ఎందుకు ? మేరు చెప్పేది మేమిద్దరం వింటాం. బహుశః దంపతులమన్నసంగతి మీకు తెలియకపోవచ్చు. (కూర్చుంటుంది)

బోధ : దంపతులా ! (ఆశ్చర్యపోతాడు)

సారా : ఏవిటలా ఆశ్చర్యపోతున్నారు?

బోధ : అబ్బే ! .... ఏ చర్చిలో మీకు వివాహం అయిందా అని !

సారా : ఈ చర్చిలోనే !

వార్కే ! పెళ్ళికి చర్చి అనేది తప్పకుండా వుండాలా ?

బోధ : అలా అయితే మత గురువుకూడ అక్కర్లేదనవచ్చు

వార్కే : దొరక్కపోతే ఏం చేస్తారు ?

బోధ : ఇదంతా ఎందుకు. అసలుసంగతి కొద్దాం. నాపైన కోపగించుకోకండి. దైవాజ్ఞప్రకారం చేసేపనిలో తరతమ భేదాలుండవు. మాథ్యూ వెళ్ళి రెండు మాసాలయింది. మీరిద్దరూ ఇలా ఇక్కడుంటున్నారు! ఇది ప్రభువుపట్ల, మానవునిపట్ల అపచారం.

వార్కే : ప్రస్తుతం నాకు ప్రభువుతోగాని మానవునితోగాని పనిలేదు. నా ఆలో చనంతా సారా పరిస్థితి గురించే.

బోధ : దేవుడు ఆమెను కాపాడుతాడు.

వార్కే: ఎలా, ఆమెకు సరైన తిండికూడ లేదు!

బోధ : దైవ నిర్ణయం మీరలేం.

వార్కే : [సారావైపు చూస్తూ] ఇప్పటి పరిస్థితిలో....

బోధ : అంతాదేవుడే చూసుకుంటాడు.

వార్కే : మంత్రసాని ఎక్కడుంటుందో దేవుడికి తెలియదే! పైగా డాక్టరును రప్పించాలన్నా మందులు తేవాలన్నా అతనికి తీరుబడి వుండదే!

బోధ : [చెవులు మూసుకుని] వార్కే దైవం గురించి చులకనగా మాట్లాడ కూడదు.

వార్కే : ఇది పచ్చినిజం.

బోధ ; వార్కే! నీది స్వార్థం. నీ సుఖం కోసం కావాలని పాపం చేస్తున్నావు.


వార్కే : [కోపంతో] ఎవరి స్వార్థం? ఎవరి సుఖం? నాదా! ఎడతెరిపి లేకుండా మమ్మల్ని చిత్రహింస చేస్తు న్నారు. వేదన మమ్మల్ని దహించి వేస్తోంది. మీకు తెలుసా లోకం మా గురించి ఎలాంటి మాటలంటున్నదో!

బోధ : అవును. ఆ సంగతే నేనడుగు తున్నాను.

వార్కే: స్వామీ! దెబ్బతిన్నవాడికే నొప్పి తెలిసేది. నాకు తెలుసు. లోకులేమను కుంటున్నారో! వారిమాటలు నా చెవు లలో శూలాల్లాగుచ్చుకుంటున్నాయి. వారంతా సారాను ఒక కులటగా చిత్రి స్తున్నారు. పనిమనిషిగా మార్చదలు స్తున్నారు. నేనందుకొప్పుకోను. మేం తప్పు చేశాం. అందుకని ఆమెను వది లేసి మరో తప్పు చేయలేను.

బోధ : ప్రాపంచిక సుఖాలకోసం అంత రాత్మను అణాతిచేస్తున్నావు వార్కే.

వార్కే : అంతరాత్మ! నేనెప్పుడూ అది ఎలావుంటుందో చూడలేదు. కాని




అదుగో నిండు గర్భిణి సారాను చూశాను. ఆమెకు సహాయం కావాలి. పిన్ని చచ్చిపోయింది. మాథ్యూ ఎక్కడికో వెళ్ళిపోయాడు. నేనూ వెళ్ళిపోతే ఆమెకు దిక్కెవరు? ఆమె ఈ స్థితికి నేనేకారకుణ్ణి. నేనే సహాయం చేయాలి. ఇతరులపై దయచూపాలని పరిశుద్ధ గ్రంథం చెప్పడంలేదా!

బోధ : ఆమాటనిజమే. కాని సారా నిస్స హా...రాలు కాదు. ఆమె మాథ్యూ భార్య.

సారా : (ఆమె ముఖంలో ఆవేదన కనుపిస్తుంది. లేచి నిల్చుంటుంది. తల అడ్డంగా ఆడిస్తూ) కాదు!

(కాసేపు ఎవ్వరూ మాట్లాడరు)

బోధ : (పైకిచూస్తూ) మిమ్మ భగవంతుడు కలిపినప్పుడు మానవుడు విడదీయలేడు.

వార్కే : దేవుడు ఎక్కడ కలిపాడు.

బోధ : మత గురువంటే ఎవరనుకున్నావు? దేవుని ప్రతినిధి.

వార్కే : కావచ్చు నాకు భగవంతునివల్ల యిబ్బంది లేదు. చిక్కల్లా మనుషులతోనే.

బోధ : మతగురువు ఈ సంఘానికి సాక్షి.

వార్కే : సాక్షి!

బోధ : అవును. మనిషిసాక్షే సంఘజీవి. అందుచేత అతని నడతకు సాక్షి అంటూ ఒకడుండాలి.

వార్కే : సాక్షిని తెచ్చుకోవడం సాధ్యం కాకపోతే!

బోధ : ప్రతిదానికి అడ్డంగా వాదించకు వార్కే!

వార్కే : ధర్మాన్నికూడ కాదనగలమా?

బోధ : నీతో వాదించడం ఎవరితరం కాదు (వెళ్ళబోతాడు) కోడి తనపిల్లలను రెక్కల క్రింద దాచిపెట్టుకుని కాపాడే ప్రయత్నం చేస్తుంది. నేను నా బిడ్డలను కాపాడాలని తంటాలు పడుతున్నాను.

సారా : స్వామీ!

వార్కే : నన్నింకేమీ పరీక్షించవద్దు. నేను పాపాత్ముణ్ణి. దుర్బలుణ్ణి. నామీద జాలిచూపండి.

బోధ: నేనువెళ్తున్నా. నా మాటలు మరిచిపోవద్దు. (వెళ్ళిపోతాడు)

సారా : ఈ స్వామి పట్టుకుంటే వదలడు. (వార్కే మౌనంగా కుర్చీలోకూర్చుంటాడు) ఎందుకలా మాట్లాడకుండా కూర్చున్నావు?

వార్కే : ఆలోచిస్తున్నాను.

సారా : ఏమిటి?

వార్కే : సాక్షి గురించి ... అవును. స్వామి చెప్పినదాంట్లో నిజం లేకపోలేదు సాక్షులు లేరు. నిన్నువదిలిపెటి నేను వెళ్ళిపోవచ్చును. అందుకోసమే సాక్షి వుండాలనిసంఘం చెబుతుంది. (దూరంనుంచి) బోధకుని కంఠం; ప్రభువు మళ్ళీ వస్తున్నాడు. (సారా, వార్కే ఒకరి వంక ఒకరు చూసుకుంటారు)

సారా : అతనే మన వివాహానికి సాక్షి. పురోహితుడుకూడ. (మాథ్యూ ఫొటో వైపు చూస్తుంది)

వార్కే : మాథ్యూ సాక్షి కాదు.

సారా : ఆయన వెళ్ళాక మళ్ళీ ఏ కబురూ తెలియలేదు.

వార్కే : వాకబుచేశాను. ఎక్కడో అజ్ఞాతంగా వుంటున్నారు. రాఘవ జాడ కూడ తెలియలేదు.

సారా :ఆయనకేమైనా ప్రమాదంజరిగిందా అనలే గ్రుడ్డితనం. భగవంతుడా! ఏదైనా అయితే ఎంత యాతనో!

వార్కే : సారా! ఇంకానీకు మాథ్యూమీద ప్రేమవుందా!

సారా : ఏం! అసూయగా వుందానీకు?

వార్కే : అబ్బే! అలాంటి దేమీలేదు. ఏదో ఆలోచనవచ్చింది. మనకు సాక్షి కావాలిగా?

సారా : ఆయన్ని ఎలా మర్చిపోగలను?

వార్కే : నిన్ను క్షమించినందుకు ఆ మాత్రం కృతజ్ఞతవుండదా!

సారా : అదొక్కటే కాదు.

వార్కే : మరి!

సారా ; మనం కొత్తవాళ్ళం కాదుగదా! ఒకప్పుడు....

వార్కే ; సారా! అసంగతులన్నీ ఇప్పుడెందుకు? ఒక సంగతి మాత్రం గుర్తుంచుకో. మనుషులకు అసూయకలగడం సహజం.-- పాత సంగతులన్నీఇప్పుడెందుకు?

సారా: నువ్వే ఆ సంగతి ప్రస్తావించింది.


వార్కే ; నాదే పొరపాటు-క్షమించు. అనుకోకుండా ఆ ప్రస్తావన వచ్చేసింది. ఆలుమగలమధ్య ఇటువంటివి తప్పవేమో! (దూరంనుంచి) బోధకుని కంఠం ; మాథ్యూల పాప ఫలం. (ఇద్దరూచకితులవుతారు. సారావార్కే దగ్గరగా వెళ్ళి అతని గుండెలపై తల ఆనిస్తుంది.)

సారా ; ఈ వేదనకు అంతం ఎప్పుడు ప్రభూ!

[తెర]

## రెండవ దృశ్యం

[రంగస్థలం వెనికటి దృశ్యంలో మాదిరే వుంటుంది. బోసినోటి అవ్వ



సారా మాట్లాడుకుంటూ వుంటారు. సమయం సాయంసంధ్య.]

అవ్వ ; నువ్వేం బెంగ పడకమ్మాయ్!

సారా ; నిజమేకాని అవ్వా! రోజులు ఎలా సాగుతాయి. నలుగుర్నీ చూడడం ఎలా?

అవ్వ ; నీకింకా లోకం తెలియదు. చిన్న వయస్సు. ఇటువంటివి చాలావిన్నాం ఇప్పుడు నిక్షేపంగా వున్నారు.

సారా ; నా గురించి కాదవ్వా?

అవ్వ ; అయితే ఇంకేం! నీకెందుకు, నేనున్నానుగా ముసలి బొందని. అన్నీ నే చూసుకుంటాగా.

సారా ; నా మాటలు నీకు విసుగు పుట్టిస్తున్నాయా, అవ్వా!

అవ్వ : విసుగా! ఎందుకమ్మాయ్? పని చేయడం నావంతు. నీకేం భయం లేదు. కాన్పు ముఖ్యం. కడుపు ఎలా వచ్చిందో ఆ సంగతులన్నీ ఎందుకమ్మాయ్!

సారా ; (ముఖంలో కలవరం కనుపిస్తుంది) నావంటి నిర్భాగ్యురాలికి కావాలి (వార్కే వస్తాడు)

వార్కే : అవ్వా నువ్వెప్పుడొచ్చావు? నీ కోసమే ఎదురుచూస్తున్నాం.

అవ్వ ; ఇంతకు ముందే వచ్చాను.

వార్కే ; పుట్టడానికెందుకు ఎక్కువ వ్యవధి లేదనుకుంటా!

(దూరంనుంచి) బోధకుని కంఠం : ప్రభువు మళ్ళీ వస్తున్నాడు.

సారా : ఏమైనా తెలిసిందా ?

వార్కే : మాథ్యూ గురించి ఏమీ తెలియలేదు. రాఘవ జాడేలేదు. ఏదో గొడవగా వుందట.

సారా : గొడవంటే!

వార్కే : ఏదో ఫ్యాక్టరీలో సమ్మె జరుగుతోందట. కాల్పులు జరిగాయట. కొందరు మరణించారటకూడ.

సారా : సమ్మె ఎందుకు ?

అవ్వ : ఎందుకేమిటి అమ్మాయ్! కూలి పెంచమని. మా అబ్బాయి కూడ సమ్మెలో వున్నాడు. వాడిని కాపాడు దేవుడా!

సారా : కూలినా! (ఆగిపోతుంది).

వార్కే : ఏమిటి ఏదో చెబుతూ ఆగిపోయావు ?

సారా : ఏమీలేదు. అవ్వా! ఇంటికి వెళితే త్వరగా వెళ్ళొచ్చెయ్. అసలువెళ్ళడం ఎందుకు ? ఇక్కడే వుండిపోరాదూ ?

అవ్వ: వెళ్లాలమ్మా. వెంటనే వచ్చేస్తాగా.

సారా : చీకటిపడకముందే రావాలి అవ్వా! (ఆమె చెవిలో ఏదో చెబుతుంది. సరే నన్నట్లు తల ఆడించి అవ్వ వెళ్ళిపోతుంది)

వార్కే : ఇందాక ఏమిటోచెప్పబోయావ్?

సారా : ఏమీలేదు. జీతాలు, కూలీలు అంటే గుర్తొచ్చింది. మనం ఎంత కాలం ఇలా గడపాలి? రాబడి వుండొద్దా. ఎక్కడైనా పని కుదుర్చుకుని నాలుగు రాళ్ళు తెచ్చుకోకపోతే ఎలా ?

వార్కే : నేనూ అదే చూస్తున్నాను. ఎక్కడైనా లెక్కలు వ్రాసే గుమాస్తాగాచేరదామంటే దొరకడంలేదు. మధ్యతరగతివాళ్ళ బ్రతుకులింతే కాబోలు ?

సారా : మనం మధ్యతరగతి వాళ్ళమా ? ఎవరన్నారు ? మనం దిగిపోయాం. మెట్టు దిగి చాల కాలమయింది.

వార్కే : అది నిజమే! సంఘం ఎలాగైనా మార్చగలదు.

సారా : ఇప్పుడు మనం కూలి పనైనా చేయడానికి సిద్ధపడాలి. వేరేమార్గంలేదు

వార్కే : నాకూ అదే అనిపిస్తోంది. ఇంత కాలం నువ్వు అందుకు ఒప్పుకోవేమోనని భయపడుతున్నాను.

సారా : అందులో తప్పేముంది. మనం మాత్రం బ్రతకవద్దా ?

వార్కే : [సాలోచనగా] అంతేకాదు-పేదవాళ్ళ తీరేవేరు. వాళ్ళలో క్షమాగుణం ఎక్కువ.

సారా : నిజమే. అవ్వ మాటలు విన్నాక నాకూ అలాగే అనిపించింది. వాళ్ళు బ్రతుకుతెరువు ఎన్నడూ కాదనరు.

వార్కే : ఇదేదో సమ్మె అయిపోగానే నేనూ ఆ ఫ్యాక్టరీలో చేరతాను.

సారా ; అలాగైనా పుట్టే బిడ్డకు ఆకలి లేకుండా చేద్దాం.

వార్కే ; బిడ్డ [ఆలోచనలో పడతాడు]

సారా ; ఆఁ.

వార్కే ! సారా!

సారా ; నేనిక్కడేవున్నానా! ఎందుకంత గట్టిగా పిలుస్తున్నావ్ ?

వార్కే ; ఏంలేదులే.

సారా ; లేకపోవడమేమిటి ?

వార్కే ; నీకు గుర్తుందా? బిడ్డపుట్టకుండా చేయాలని మనం అనుకోలేదా?

సారా ; [ఆమె ముఖంలో కలవరపాటు] ఆ సంగతే నాకు గుర్తు చేయవద్దు. ఇప్పుడవన్నీ తవ్వుకుని ఏం ప్రయోజనం ? అయిపోయిందేదోఅయింది.


వార్కే ; నిజమే! ఆ పాపంనుంచి తప్పించుకున్నాం. ఆ మహాపాపంచేసివుంటే.

సారా ; మనం ఉత్తములంగా సమాజంలో బ్రతికేవాళ్ళం. ఇప్పుడు ఈ సమాజం ఈ విధంగా చిత్రహింసపెట్టేదికాదు.

వార్కే ;, అంతా మన మంచికే అనుకుందాం.

సారా : నాకో కోరిక వుంది.

వార్కే ; ఏమిటది చెప్పు.




సారా ; కుర్రవాడికి....

వార్కె ; మగబిడ్డే పుడతాడన్న నమ్మకం ఏముంది ?

సారా ; ఒకవేళ పుడితే....

వార్కె ; పుడితే?

సారా ; వాడికి 'మాథ్యూ' అని పేరుపెట్టాలి [ ర్కె ముఖం కందగడ్డలా మారుతుంది. అది చూసి సారా విచారపడుతుంది]

వార్కె ; సారా !

సారా ; చెప్పు.

వార్కె; నేనొకటిచెప్పాలనుకుంటున్నాను.

సారా ; దానికి ప్రత్యేకించి అనుమతి అడగాలా?

వార్కె ; నీ కోరిక చెప్పావు. నాకో అభిప్రాయం వుంది-అదేమంటే నీ కోరిక అంగీకరించకూడదని. ఈ ఒక్కసారీ నీ కోర్కె తీర్చలేను.

సారా : పోనీ; నేనేం బలవంతం పెట్టడం లేదే!

వార్కె ; అసలు, అటువంటి కోరిక నీకు రావడమే నాకిష్టంలేదు.

సారా ; పేరేకదా ! నీకిష్టం లేకపోతే మానెయ్. కాని మనమీద మాథ్యూ చూపిన దయమాత్రం నేను మరిచిపోలేను.

వార్కె ; మాటిమాటికీ మాథ్యూ పేరెత్తకు.

సారా ; ఏం మనమీద ఆయన దయచూపలేదా ?

వార్కె ; అవును - అయితే [అటూఇటూ చూసి మాథ్యూ ఫొటోపైకి దృష్టి మరలిస్తాడు. అతని ఫొటో ఇక్కడ వుండటానికి వీల్లేదు. [వెళ్ళి స్టూలు తీసుకుని ఫొటో తీసేస్తాడు] దీనిని అవతల పారేస్తాను-అతనిమీద కృతజ్ఞత లేకకాదు. నువ్వంటే ప్రేమ చేతనే.

సారా : నా మీద ప్రేమవుంటే చేయవలసిన పని ఇదా! ఫొటో అవతల పారేస్తావా?

(రొప్పుకుంటూ రాఘవ వస్తాడు. అతని బట్టల మీద రక్తపు మరకలు)

వార్కె : రా[illegible]! ఏమిటిది !

రాఘవ : కా[illegible]లు జరిగాయి చాలామంది ప్రాణాలు కోల్పోయారు.

వార్కె : మాథ్యూ ఎక్కడున్నాడు.

రాఘవ : (నేలవైపు చూస్తూ) నాకు తెలియద[illegible] బహుశః కాల్పులు జరిగిన చోట వుండ[illegible]చ్చు.

సారా : [illegible] [వార్కెకు చేర బడుతుంది.)

వార్కె : [illegible] రాఘవా!

రా[illegible] : [illegible] వె[illegible]డు--మాథ్యూ మరణించాడు. వస్తా.

వార్కె : ఆగు-- నేను వస్తా

రాఘవ : నువ్వు రావద్దు. ఈపాటికి అక్కడ ఏమీ మిగలదు. శవాలను కిరసనాయిలు పోసి తగల బెట్టివుంటారు.

(వెళ్ళబోతాడు)

సారా: రాఘవా! వెళ్ళొద్దు. ఇక్కడెక్కడైనా దాక్కో!

రాఘవ : వీల్లేదు. పిరికివాళ్ళంకాదుమేం. దాక్కున్నా పోరాటం కోసమే దాక్కుంటాం- ఏమైనా ఫ్యాక్టరీలో కూలి రేట్లు పెంచారు. (వెళ్ళిపోతాడు)

వార్కె : మాథ్యూ ఇందుకే బలిఅయ్యాడు మాథ్యూ! [సారా ఫొటో అందుకోబోతుంది.] వద్దు. నీ చేయిజారి క్రింద పడవచ్చు. [స్టూలు వేసుకుని యధాస్థానంలో వుంచుతాడు. ఇద్దరూ మోకరిల్లుతారు.]

[దూరం నుంచి] బోధకుని కంఠం: మనిషిపైన మనిషి. దేశంపైన దేశం పోరాడుకుంటారు.

[రంగస్థలంలో నెమ్మదిగా కాంతి తగ్గిపోయి చీకటి అలముకుంటుంది. సారా లాంతరు తెచ్చి స్టూలుపైన పెడుతుంది]

తెర

మూడవదృశ్యం

[క్రిందటి దృశ్యంలో మాదిరే వుంటుంది స్టూలుపైన లాంతరు వుంటుంది. ఏమీ తోచనట్లు వార్కె ఇటూ అటూ తిరుగుతుంటాడు. చాల సిగరెట్టు పీకలు పడి వుంటాయి. లాంతరు పుచ్చుకుని ఒక కార్మికుడు వస్తాడు. సమయం రాత్రి-వెనుక ద్వారం నుంచి అవ్వ వస్తుంది]

వార్కె : ఎలా వుంది?

అవ్వ : మరేం గాబరా పడనవసరంలేదు. పడుకోమని నీతో చెప్పమంది సారా.

వార్కె : నిద్రరావడంలేదు అవ్వా! సారా దగ్గరే వుండు నువ్వెళ్ళి ఒకర్తె వుంది.

అవ్వ : కాదులే. పక్కింటి వాళ్ళు వచ్చారు. అయినా వెళ్తాను.

[వెళ్తుంది.]

వార్కె : [కార్మికునితో] ఇంత పెందలాడే బయలుదేరావ్?

కార్మి : ఆరుగంటలకల్లా పనిలోవుండాలి. ముందు ఇక్కడ ఎలావుందో చూసిపోదామని వచ్చాను.

వార్కె : నొప్పులు వస్తున్నాయి చాల సేపటి నుంచి.

[లోపల నుంచి పెద్ద పెద్ద మూలుగులు. వార్కె కార్మికుడు వెనుక ద్వారం దగ్గర ఆత్రుతతో నిలబడతాడు]

[అవ్వ వస్తుంది ]

వార్కె : అవ్వా!

అవ్వ : అయిపోవచ్చింది [లోపలికి వెళ్తుంది]

[దూరంనుంచి] బోధకుని కంఠం: మళ్ళీ వస్తున్నాడు.

వార్కే : ఈ స్వామి ఒక వింతవ్యక్తి. తెల్లవారక ముందే సందేశాలు ప్రారంభించాడు.

కార్మి : ఇంకానయం. ఒకో సారి అర్ధరాత్రే ప్రారంభిస్తాడు. ఇంక వస్తా- హైమవ్వొస్తుంది.

[వార్కే అటూ యిటూ తిరుగుతాడు.]

వార్కే : సాయంకాలం వస్తావా?

కార్మి : వస్తాను [వెళ్ళబోతాడు] ఎవరీతను? స్వామి కాబోలు.

[బోధకుడు వస్తాడు. కార్మికుడు వెళ్ళిపోతాడు.]

బోధ : ఎలా వుంది వార్కే?

వార్కే : బాగానే వుంది. మీకు కోపం వచ్చిందేమో అనుకున్నాను.

బోధ : నాకా కోపం! నేను పాపుల్ని ఏవగించుకోను. పాపాన్ని మాత్రమే ఏవగించుకుంటాను. పాపులను ప్రేమిస్తాను.

వార్కే : మీ ప్రేమ అటువంటిదన్నమాట

బోధ : అంతే.

వార్కే : మీ ప్రేమ ఆకాశంలో వుంటుందా? పాపులను, పాపాన్ని విడివిడిగా చూస్తున్నట్లే మనుషులను, మంచిని విడివిడిగా చూస్తారా?

బోధ : సరిగా అర్ధం కావడంలేదు నువ్వు చెప్పేది.

వార్కే : కోపగించుకోకండి. ఊరికే అడిగాను.

బోధ : నాకూ దయ అనేది వుంది. నేను పిచ్చివాడ్నికాను. మీ మంచి కోసం అలా అన్నాను. మీకు ఇష్టం లేకపోతే పోనీయండి [వెళ్ళబోతాడు] వినదలచుకున్నవాళ్ళే వింటారు.

వార్కే: స్వామీ! ఆగండి (స్వామి ఆగుతాడు)-మాష్యా మరణించాడు.

బోధ : అది విన్నాను. అయితే అంతమాత్రంచేత మీరిద్దరూ భార్యాభర్తలు అవుతారా! --దేవునిదయ (వెళ్ళిపోతాడు)

(వార్కే సిగరెట్టు ముట్టిస్తాడు. లోపలనుంచి చంటిబిడ్డ ఏడుపు. సిగరెట్టు క్రిందపడేస్తాడు. వెనుక ద్వారం దగ్గరకు వెళ్తాడు అవ్వ వస్తుంది)

అవ్వ : ప్రసవించింది (రంగస్థలంపైన కాంతి క్రమక్రమంగా ఎక్కువవుతుంది. ఆమె ముఖంలో సంతోషం) మగబిడ్డ. (అవ్వ లోపలికి వెళ్తుంది)

వార్కే : (కళ్ళు మూసుకుని కాసేపు నిశ్శబ్దంగా వుంటాడు) వాడు నా కొడుకు (లాంతరు తీసేస్తాడు) అతడే సాక్షి. (మాష్యా ఫొటో దగ్గరకు వెళ్తాడు.) సారా! నీయిష్టప్రకారమే- కానీ (లోపలనుంచి చంటిబిడ్డఏడుపు) నా చిన్నారి మాష్యా!

[దూరంనుంచి] బోధకుని కంఠం: మళ్ళీ వస్తున్నాడు. [వార్కే ముఖంలో ఆనందం. సిగరెట్టువెలిగించి కుర్చీలో కుర్చుని పొగ వదులుతుంటాడు.]

[తెర]

సమాప్తం


నవ్యత, నాణ్యత కల్గిన
మంగళకరమైన వస్త్రాలకై
'సుమంగళి' వున్నది మీ చెంత!
వివాహాది శుభకార్యములకు కావలసిన అన్నిరకాల
సూటింగ్స్, షర్టింగ్స్, శారీస్ కు నేడే దర్శించండి!
అన్నిరకముల పట్టుచీరెలకు మా ఎయిర్ కండిషన్
విభాగమునకు విచ్చేయండి!
BABU ADS. Bachi
Ph: 2198
సుమంగళి టెక్స్టైల్స్
31, గాంధీరోడ్, తిరుపతి.